www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**


ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 6 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | Friday, April, 24, 2026 | పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## బెంగాల్ లో మార్పునకు నాంది..: మోదీ



### బెంగాల్‌లో నమోదైన పోలింగ్ శాతమే దీనికి నిదర్శనం: ప్రధాని మోదీ

### బెంగాల్‌లో నేడు 152 స్థానాల్లో తొలి దశ పోలింగ్ - రికార్డు స్థాయిలో పోటెత్తిన ఓటర్లు

### మే 4వ తేదీ బెంగాల్ లో మార్పునకు నాంది అంటూ మోదీ హర్షం

### టీఎంసీకి వ్యతిరేకంగా మహిళలు, యువత పోరాటం ప్రారంభించారని వ్యాఖ్యలు

పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దండెత్తింది బీజేపీ కాదని... రాష్ట్రంలోని మహిళలు, యువతే చురుకైన పోరాటాన్ని ప్రారంభించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గురువారం 152 నియోజకవర్గాల్లో జరిగిన తొలిదశ అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన అధిక ఓటింగ్ శాతమే దీనికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. బెంగాల్ లో సాయంత్రం 5 గంటల సమయానికి 89.93 శాతం ఓటింగ్ నమోదైంది. రెండో దశ ఎన్నికలు ఏప్రిల్ 29న జరగనున్న నేపథ్యంలో, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మధురాపూర్‌లో నిర్వహించిన ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు. తీవ్రమైన ఎండను కూడా లెక్కచేయకుండా ఓటర్లు పోటెత్తడం చూస్తుంటే, మే 4వ తేదీ కేవలం ఫలితాల రోజు మాత్రమే కాదని, పశ్చిమ బెంగాల్‌లో మార్పునకు నాంది పలికే రోజని రుజువు చేస్తోందని మోదీ పేర్కొన్నారు. "ఈరోజు ఓటర్లలో కనిపించిన ఉత్సాహం, ముఖ్యంగా మహిళలు, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతలో కనిపించిన ఆసక్తి, తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిజమైన పోరాటాన్ని ప్రారంభించింది వారేనని నిరూపించింది" అని ఆయన వివరించారు. ఇటీవల లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ చట్ట సవరణను అడ్డుకోవడంలో తృణమూల్ కాంగ్రెస్ పోషించిన పాత్రతో ఆ పార్టీ అసలు స్వరూపం రాష్ట్రంలోని మహిళలకు అర్థమై ందని మోదీ అన్నారు. "లోక్‌సభలో జరిగిన పరిణామాలతో తృణ మూల్, ఇతర ప్రతిపక్ష పార్టీల మహిళా వ్యతిరేక వైఖరిబయట పడింది. అందుకే ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని బెంగాల్ మహిళలు నిర్ణయించుకున్నారు. మహిళా సాధికారతకు అడ్డంకిగా నిలిచినందుకు ఈసారి తృణమూల్‌ను వారు కచ్చితంగా శిక్షిస్తారు. బెంగాల్ కాళీమాత, దుర్గామాత వెలసిన నేల. కానీ తృణమూల్ పాలనలో ఇక్కడ మహిళలకు భద్రత లేదు. కాబట్టి మీ ఓటు అన్నింటినీ మారుస్తుంది. ఇకపై అన్యాయాన్ని సహించవద్దు" అని ఆయన పిలుపునిచ్చారు.

ఆర్టీసీ సమ్మె...: నర్సంపేటలో..

## నిప్పంటించుకున్న బస్సు డ్రైవర్

- రెండో రోజుకు చేరుకున్న ఆర్టీసీ సమ్మె
- నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శంకర్ గౌడ్
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం లేదంటూ నిప్పంటించుకున్న డ్రైవర్



**నర్సంపేట,ఏప్రిల్,23:** ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించడం లేదంటూ ఒక కార్మికుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేడు రెండవ రోజుకు చేరుకుంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై తన శరీరానికి నిప్పంటించుకు న్నాడు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వంలో విలీనం చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ, బస్టాండ్ ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని వరంగల్‌లోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు

### – రాంచందర్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్,23:** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని విమర్శించారు. కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు.ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరఫున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పండుగగా వాసవీ మాత జయంతి...



### వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్,23:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీ వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించింది. ఇకపై ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ లాంఛనాలతో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 26న వాసవీ జయంతి రానుండటంతో, ఆ రోజున ఉత్సవాలు జరపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం G.O. Ms. No. 67ను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వాసవీ మాత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఉత్సవాల నిర్వహణ బాధ్యతలను యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖకు నోడల్ ఏజెన్సీగా అప్పగించారు. వేడుకలకు అవసరమైన నిధులను ఆ శాఖ బడ్జెట్ నుంచే కేటాయించాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

### తమిళనాడులో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



తమిళనాడు: తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు, గురువారం పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటల వరకు 17.69 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయాన్నే పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డీఎంకే తరఫున పోటీ చేస్తున్న సీఎం స్టాలిన్ చెన్నైలో అతడి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ చెన్నైలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. విజయ్ తిరుచిరాపల్లి ఈస్ట్, పెరంబూరు రెండు చోట్ల నుంచి పోటీ చేస్తున్నారు.


## కేసీఆర్‌పై చర్యలు తీసుకునే దమ్ములేకే మాపై విమర్శలు

### – కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 23:** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. గురువారం మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి..రెండేళ్లైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డా రు.రెండేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ మోటార్లకు మీటర్లు అంటున్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచిఅదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్‌గాంధీ , రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోర్టు ధిక్కరణ చర్యలపై వివరణ ఇవ్వా లని ఆదేశించింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ కోర్టు విచారణ వీడి యోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంపై హైకోర్టు సీరియస్ అయింది. కేజ్రీవాల్ వాదనలకు సంబంధించిన వీడియోలను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫా రమ్‌ల నుంచి తక్షణమే తొలగించాలని కోర్టు స్పష్టం చేసింది. కోర్టు నిబంధనలను ఉల్లంఘించి వీడియోలు రికార్డ్ చేశారని, దీనిపై విచారణ జరపాలని న్యాయవాది వైభవ్ సింగ్ పిటిషన్ దాఖలు చేశారు. న్యా యవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు వ్యవహరించారని పిటిషనర్ వాదించారు.

## దోపిడీకి పాల్పడిన వాళ్లను వదిలిపెట్టేది లేదు

### హైకోర్టు తీర్పుతో తమకు ఊరట లభించిందని సంబరాలు చేసుకుంటున్నారు: ఎంపీ చామల



**హైదరాబాద్,ఏప్రిల్,23:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హైకోర్టు తీర్పుతో తమకు ఊరట లభించిందని సంబరాలు చేసుకుంటున్న కేటీఆర్, హరీశ్ రావులపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కోర్టు ఎక్కడా ఎవరికీ 'క్లీన్ చిట్' ఇవ్వలేదని ఆయన స్పష్టంచేశారు. కేసీఆర్ తన సొంత బ్రాండ్ కోసమే కాళేశ్వరం కట్టారని, తెలంగాణ సొమ్మును నాశనం చేశారని మండిప డ్డారు. కేవలం రెండేళ్లకే ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయిందో సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## రణరంగంగా బెంగాల్..



### తొలి దశలోనే రక్తపాతం...

### బాంబు దాడులు, దహనకాండ..!

**కోల్‌కతా,ఏప్రిల్23:** వెస్ట్‌బెంగాల్ ఎన్నికల్లో హింస కామన్‌గా మారిపోయింది. తాజాగా జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో మరోసారి హింస చె లరేగింది. మొదటి దశ పోలింగ్ ఒక్కసారిగా హింసాత్మకంగా మారింది. ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ బూత్‌లకు తరలివస్తుండగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తీవ్రమైన దహనకాండ, హింస, విధ్వంస ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముర్షిదాబాద్, కూచ్ బెహార్, సిలిగురి మరియు మాల్దాలో తీవ్ర అశాంతి నెలకొంది. ముర్షిదాబాద్‌లో అల్లరిమూకలు కర్రలు, ఇటుకలతో హుమాయున్ కబీర్ కారుపై దాడి చేశాయి.

## న్యూ భాగ్యనగర్ కాలనీలో

# నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి 23 ఏప్రిల్ (ప్రజాదర్బార్):- షాద్ నగర్ పట్టణం న్యూ భాగ్యనగర్, కళ్యాణ్ నగర్ డాక్టర్ కాలనీ వాసులు కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం కాలనీవాసుల సమక్షంలో జరిగిన కమిటీ సభ్యుల ఎన్నికలో కాలనీ అధ్యక్షుడుగా మంచిరేవుల అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, ఏడవ వార్డు కౌన్సిలర్ ప్రవీణ్ హాజరయ్యారు. అదేవి ధంగా ఉపాధ్యక్షులుగా శేఖర్, ప్రధాన కార్యదర్శి నరేష్, ట్రెజరర్ శివ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, కౌన్సిలర్ ప్రవీణ్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతన కమిటీ సభ్యులను కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాలనీ అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. కాలనీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని వెల్లడించారు. కాలనీలో ఉండే సమస్యలకు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన కాలనీ అధ్యక్షుడు మంచిరేవుల అశోక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న కాలనీవాసులకు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, కౌన్సిలర్ ప్రవీణ్ కు కృతజ్ఞతలు



తెలిపారు. కాలనీలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు వస్తే కాలనీ కౌన్సిలర్ అదే విధంగా సంబం ధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించి కాలనీ ను అభివృద్ధి చేసుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు

# కాంగ్రెసుకు చెంపపెట్టు

**-రేవంత్ చెప్పిన మాటలే పిసి ఘోష్ నివేధికలో..-అబద్దాలతో ఇంకెంతకాలం మభ్యపెడతరు..- ఇప్పటికైనా హామీలపై దృష్టి సారించాలి.. -పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి..**

జిల్లాప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్23(ప్రజాదర్బార్): ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రూపొందించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అవాకులు చెవాకులు పేలిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు వంటిదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం బిఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ, కూళేశ్వరం అంటూ పదేపదే ముఖ్యమంత్రి రేవంతరెడ్డి విమర్శించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి చోటు చేసుకుందని ఏర్పాటు చేసిన పిసి ఘోష్ నివేధికలో రేవంతరెడ్డి చెప్పిన మాటలే పొందుపరిచారని, కేవలం కెసిఆర్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడంలో భాగంగానే కమీషన్ ఏర్పాటు చేసినట్లు ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో హైకోర్టు సుస్పష్ట తీర్పు ఇవ్వడం తమ నిజాయతిని మరోసారి రుజువుచేసిందన్నారు. సహజ న్యాయ సూత్రాలకు పిసి ఘోష్ నివేధిక సత్యదూరంగా ఉందన్నారు. అందుకే హైకోర్టు పిసి ఘోష్ నివేధికను పరిగణలోకి తీసుకోలేదని పేర్కొన్నారు. 13 జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు గానూ 140 టిఎంసిల సామర్థ్యంతో కాళేశ్వరాన్ని నిర్మించడం జరిగిందని, రెండు పిల్లర్లలో పగుళ్ళు రావడంతో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్



నేతలు అబద్దాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైన కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకొని ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలను నెరవేర్చాలని కోరారు. రేవంతరెడ్డి దిగజారుడి రాజకీయాలను పక్కనపెట్టి ముఖ్యమంత్రి హోదాను కాపాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు ఠాకూర్ రఘువీర్ సింగ్, వంగల తిరుపతిరెడ్డి, నూనేటి సంపత్, వెన్నం రవీందర్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, కాసిపాక వాసు, మోహన్ రావు, ముత్యాల రాజయ్య, సలేంద్ర రాములు, గాదరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



తిర్యాణి, ప్రజా దర్బార్ ఏప్రిల్ 23: నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బారావును గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిత్తారి సాగర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యావశ్యకమని చెప్పారు. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉజ్వాల భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. అతి వేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమళ్ళ వెంకటేశం గౌడ్, ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఆత్రం వినోద్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగెల అమర్, సర్పంచులు మడావి రాజేష్, జుమ్మిడి కిష్టయ్య, తుమ్రం మాన్కు, కుర్సెంగా దేవ్ లక్ష్మి, నైతం మంగు, ఏదుల సుమలత శ్రీనివాస్, ఉప సర్పంచులు కుదురుపాక పవన్ కుమార్, బాధిరావు, యువరాజ్, వార్డు సభ్యులు గుండం కిష్టయ్య, రాంటేకి కొండయ్య, కార్యకర్తలు వెడ్మ శంకర్, బుద్దే చిన్నయ్య, కానగంటి విజయ్, దురిశెట్టి సతీష్, బుద్దే బానయ్య, చుంచు చంద్రమౌళి, అంకతి శ్రావణ్, వెలగతి వెంకటేశం, దుస్స మధుకర్, మంగం సాగర్, సతీష్, తోగారి కుమార్, చుంచు బుచ్చన్న, అంకతి వెంకటేశం, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

# వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



చేవెళ్ల, ఏప్రిల్ (ప్రజాదర్బార్): ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న నేతగా దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి నిలిచారని మాజీమంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంతో పాటు మండలంలోని అంతారం గ్రామ సమీపంలోని చిట్టంపల్లి గేట్ వద్ద ఉన్న విగ్రహానికి సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు,నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వగ్రామమైన కౌకుంట్లలోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న సమాధి వద్ద కూడా ఆమె నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి జీవితాంతం కృషి చేసిన నాయకుడిగా ఇంద్రారెడ్డి గుర్తుండిపోతారని తెలిపారు. ఎన్నో మందికి రాజకీయ ప్రేరణగా నిలిచిన ఆయన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగుతామని తెలిపారు. అనంతరం కౌకుంట్ల గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన యువరైతు ఎం.డి. ఫయాజ్ భౌతికకాయానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి,కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కృష్ణారెడ్డి,పట్నం అవినాష్ రెడ్డి,బార్లపల్లి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహం...

# - సుల్తానాబాద్‌లో బీజేపీ నాయకుల నిరసన.

సుల్తానాబాద్, ఏప్రిల్ -23(ప్రజా దర్బార్) : దేశ ప్రధాని నరేంద్ర మోడీ పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ నాయకత్వంలో అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ప్రధానిపై 'టెర్రరిస్ట్' అనే పదం ఉపయోగించడం తీవ్రంగా అభ్యంతరకరమని,ఇటువంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజల మద్దతుతో వరుసగా మూడోసారి ప్రధాని పదవి చేపట్టిన నాయకుడిని అవమానించడం ప్రజా తీర్పును అవమానించినట్టేనని అన్నారు. అభివృద్ధి అంశాల్లో పోటీ పడలేక, ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం, జీ20 సదస్సు, చంద్రయాన్ వంటి విజయాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ వ్యక్తిగత విమర్శలకు దిగజారిందని ఆరోపించారు. గతంలో కూడా ప్రధానిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకత్వం ఇప్పుడు మరోసారి తమ సంస్కృతిని బయటపెట్టిందని విమర్శించారు. దేశ భద్రత, సంక్షేమ పథకాల అమలులో ప్రధాని నాయకత్వం కీలకమని



పేర్కొంటూ, అలాంటి నాయకుడిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ఖర్గే తన వ్యాఖ్యలకు దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్, కోశాధికారి రాజేంద్రప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్ మహిళ మృతి...

కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 23 ట్రాక్టర్, ద్విచక్ర వాహనాన్ని ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం కామేపల్లి మండలం లోని పాత లింగాల స్టేజి వద్ద చోటుచేసుకుంది. దీనికి సంబంధించినపూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలంలోని మాదారం గ్రామానికి చెందిన వేముల గోవిందరాజు ఆయన భార్య, వేముల భాగ్యలక్ష్మి(33) ఇద్దరు ద్విచక్ర వాహనంపై మాదారం నుండి ఖమ్మం వెళ్తున్నారు. ఈ క్రమంలో ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారి పాత లింగాల స్టేజి వద్ద వారు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ద్విచక్ర వాహనం పై వెనుక కూర్చున్న భాగ్యలక్ష్మి ని ట్రాక్టర్ ఢీ కొనడంతో కింద పడిపోయింది. దీంతో ట్రాక్టర్ టైర్ ఆమె తలపై ఎక్కడంతో మెదడు రోడ్డుపై చల్లా చెదురుగా పడిపోయింది. పాత లింగాల చెరువు నుండి జాస్తిపల్లి వైపు మట్టి తోలకాలు జరుపుతున్న ట్రాక్టర్ డ్రైవర్ పాత లింగాల స్టేజి వద్ద రోడ్డు దాటే క్రమంలో నిర్లక్ష్యంగా నడపటం వల్లనే ద్విచక్ర వాహన్నీ ఢీ కొట్టి మహిళా మృతికి కారణమైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న



కామేపల్లి పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. బాధితురాలి కుటుంబానికి ట్రాక్టర్ యజమాని న్యాయం చేయాలని ఆమె కుటుంబ సభ్యులు,బంధువులు, మాదారం గ్రామ పెద్దలు డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని తరలించమని సంఘటన స్థలంలోనే భీష్మంచి కూర్చున్నారు. ఈ విషయమై ఇరువైపులా చర్చలు కొనసాగుతున్నాయి.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన సోయం బాపూరావు

# జొన్నల కొనుగోలు ప్రారంభించాలని వినతి..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 23: రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రైతాంగ సమస్యలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జొన్నల కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించి రైతులకు అండగా నిలవాలని మంత్రిని కోరారు. ముఖ్యంగా వెనుకబడిన బోథ్ నియోజకవర్గంలో ఆదివాసీల జనాభా అధికంగా ఉందని, ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని విన్నవించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, అకాల వర్షాలు, ఇతర సమస్యలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. సోయం బాపూరావు విజ్ఞప్తిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా జొన్నల కొనుగోలుపై తగిన చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిధుల మంజూరుపై హామీ ఇచ్చారని బాపూరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి,నాయకులు శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**బస్ ప్రయాణంలో చోరీ కేసు ఛేదించిన పోలీసులు -- బంగారం, వాహనాలు స్వాధీనం**

చేవెళ్ల, ఏప్రిల్ (ప్రజాదర్బార్): బస్ ప్రయాణంలో రైతు వద్ద నుంచి బంగారు ఆభరణాలు దొంగిలించిన కేసును చేవెళ్ల పోలీసులు ఛేదించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి సుమారు రూ.12.50 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... దూసకల్ గ్రామానికి చెందిన రైతు గంటెల్లి వెంకటయ్య (60) ఈ నెల 17న ఉదయం చేవెళ్ల బస్ స్టాండ్‌లో నుంచి షాద్‌నగర్‌కు వెళ్లే బస్సులో ఎక్కిన అనంతరం తన వద్ద ఉన్న సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు (రూ.8.40 లక్షల విలువ) కనిపించకుండా పోయినట్లు ఫిర్యాదు చేశారు. దీనిపై క్రైం నం.284/2026 కింద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 303(2) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో ఈ ఘటనకు అంతర్రాష్ట్ర దొంగల ముఠా పాల్పడినట్లు గుర్తించిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. 18వ తేదీ రాత్రి నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించగా వారు పారిపోవడానికి యత్నించారు. ప్రతాపసింగారం గ్రామం వద్ద గ్రామస్తుల సహకారంతో బేతంపల్లి మేరీ (22), దేవరకొండ రేణుక (32), పాలేరు సుష్మిత (21), ఆకుల గంగయ్య (32)తో పాటు ఇద్దరు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితులు బేతంపల్లి రాజశేఖర్, దేవరకొండ నాగేంద్ర, చందు, ఆకుల చరణ్‌కుమార్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి సుమారు 6 తులాల బంగారం, 61 మొబైల్ ఫోన్లు, ఒక ట్యాబ్, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.




ఈ గ్యాంగ్ బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రదేశాల్లో బంగారం, నగదు, మొబైల్ ఫోన్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నేరాల కోసం మైనర్లను వినియోగిస్తున్నట్లు కూడా గుర్తించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కూడా ఈ ముఠా నేరాలకు పాల్పడినట్లు తేలింది. అరెస్టు చేసిన నిందితులను ఈ నెల 19న చేవెళ్ల న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు రద్దీ ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## భవ్య జ్ఞానేశ్వరి పాలకి సోహడకు డీసీసీ ఆహ్వానించిన నిర్వాహకులు..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 23: ఆదిలాబాద్ డిసిసి డాక్టర్ నరేష్ జాదవ్ ని భవ్య జ్ఞానేశ్వరి పాలకి సోహడా కార్యక్రమంకు హాజరు కావాలని జైనథ్ గ్రామస్తులు కోరారు. మే నెల 1వ తేదీన జైనథ్ మండల కేంద్రంలో నిర్వహించే నిర్వహించే శ్రీశ్రీశ్రీ సద్గురు బాజీరావు మహారాజ్ పాలఖి సోహడా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని డాక్టర్ నరేష్ జాదవ్ ను ఆహ్వానించి పత్రికను అందజేశారు. జైనథ్ గ్రామస్తులు డా నరేష్ జాదవ్ తరపున జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దీపక్ రావు ఆహ్వాన పత్రికను స్వీకరించారు, ఆయన వెంట మామిడి మల్లారెడ్డి, పొట్ట అశోక్,నాయిడి ప్రకాష్ రెడ్డి,కిష్టా రెడ్డి, కుంట రామ్ రెడ్డి,దౌలత్ రావు, రఘు రామ్,జైనథ్ గ్రామస్తులు పుంద్రు రవికిరణ్ రెడ్డి, చిలుక పెల్లి సంతోష్, ఇస్తరి ఉన్నారు..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



జగిత్యాల, ఏప్రిల్ 23, (ప్రజాదర్బార్) తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, అధ్యక్షులు గాజంగి నందయ్య తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## నెరేళ్లలో ఇటుక బట్టి కార్మికులకు వైద్య శిబిరం



కల్లెడ/జగిత్యాల, ఏప్రిల్ 23,(ప్రజాదర్బార్)జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామం లోని ఇటుక బట్టి కార్మికులకు, ప్రజలకు క్షయ వ్యాధి పరీక్షల వైద్య శిబిరము నిర్వహించిన జగిత్యాల జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీనివాస్ .టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా నేరేళ్లలోని ఇటుక బట్టి కార్మికులకు, ప్రజలకు వైద్య శిబిరము నిర్వహించారు. క్షయ వ్యాధి పరీక్షలు జరిపారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డా ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా శ్రీనివాస్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సలహాలను సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, తెమడలో రక్తం పడటం, చాతిలో పట్టేసినట్టు ఉండడం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి తగు పరీక్షలు చేయించుకొని మందులు వాడాల్సిందిగా సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారిని డా అస్మా , సూపర్వైజర్ మహేష్, మంకిడి శ్రీనివాస్, హేమలత సులోచన, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ములుగు,ఏప్రిల్ 23(ప్రజాదర్బార్): ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలో ఐకేపీ మహిళా సంఘాల వారి ఆధ్వర్యంలో యాసంగి పంట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. రైతులు వారి ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం రైతన్నలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గణిత భయం వీడండి..

## 'ఫస్ట్ ఇన్ మ్యాథ్'తో నేర్చుకోండి:జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 23: విద్యార్థుల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, వారిని అత్యుత్తమ సమస్యా పరిష్కర్తలుగా తీర్చిదిద్దేందుకు 'ఫస్ట్ ఇన్ మ్యాథ్' వంటి వినూత్న కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వికసిత భారత్ లక్ష్యంగా విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.

గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విమర్శనాత్మక ఆలోచన, తార్కిక విశ్లేషణ వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. 1988 నుంచి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ కార్యక్రమం ద్వారా గణితాన్ని సులభంగా, ఆసక్తికరంగా నేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరవెల్లిలో ఘనంగా ఎల్లమ్మ నాటక ప్రదర్శన

## చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు





వట్పల్లి, ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో ఎల్లమ్మ నాటక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ నాటకాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. యువకులు, మహిళలు, పెద్దలు పెద్దఎత్తున పాల్గొని నాటక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. నాటకంలో జుట్టు చిన్న నర్సింలు, రోళ్లపాటి పెంటయ్య, మంతూరి రాజు, చాకలినరసింహులు, (సిహెచ్ బసవరాజు,మాజీ ఉపసర్పంచ్ )వెండుకొల్ భషయ్య , రోళ్లపాటి ఆంజనేయులు,చెన్నగోళ్ళ సంగమేష్, ఒగ్గు చంద్రయ్య, మంగలిగణేష్, (వెండికోల్ భూమయ్య,ఉపసర్పంచ్ ) కమ్మరి వాసుదేవ్, చాకలివెంకయ్య, చాకలిఅనిల్ తదితరులు వివిధ వేషధారణలతో అద్భుతంగా నటించి ప్రేక్షకులను అలరించారు. అలాగే ఈ నాటకానికి పంతులు బషయ్య మార్గదర్శకత్వం వహించగా, తబలా వాయిద్యంలో మంగళ వీరయ్య, హార్మోనియంపై వడ్ల మహాలింగం, శరణం స్వామి తమ ప్రతిభ కనబరిచి నాటకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమం అనంతరం నాటకంలో పాల్గొన్న కళాకారులను పలువురు గ్రామ పెద్దలు, అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



జగిత్యాల, ఏప్రిల్23,(ప్రజాదర్బార్) ప్రజా పాలన ప్రగతి నివేదనలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా 2026 ఏప్రిల్ 23 గురువారం రోజున తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులతో మమేకమైవారి అభ్యాసపరిస్థితులు,వసతి.సదుపాయాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, గురుకుల విద్యాసంస్థలను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందుతున్న సదుపాయాలపై తమ అభిప్రాయాలను వెల్లడించగా, అధికారులను త్వరితగతిన పరిష్కరించుటకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సంగనబట్ల దినేష్, ఆర్డీవో మధుసూదన్, డీసీసీ అధ్యక్షులు నందయ్య, కౌన్సిలర్లు దుమాల రాజ్ కుమార్, బదుగు పద్మ రాజేందర్, బొల్లరపు స్వప్న గిరిధర్, ఖాజా కమలుద్దిన్, దయాల చంద్రకళ శంకర్, మాజీ చైర్మెన్ గిరి నాగభూషణం, నాయకులు బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి - కలెక్టర్




నల్లగొండ ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్) పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ అన్నారు. గురువారం భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కఠోర దీక్ష, పట్టుదలతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి ప్రపంచాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడని అన్నారు. అనంతరం సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సగర సంఘశీ తరపున పని కల్పిస్తామన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్, రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు . సగరం సంగం లోఅర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూస్తామన్నారు. అర్హులైన సగరులు పథకాల కోసం ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని,జిల్లా స్థాయిలో పరిశీలించి,అర్హులకు ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నిర్మాణరంగంలో పనిచేస్తున్న సగరులు, కార్మికులు లేబర్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే అనుకోని సంఘటనల సమయంలో సహాయం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. సగరశీ సంఘం తరఫున అర్హుల జాబితా అందిస్తే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తామని పేర్కొన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు సగర,బీసీ వెల్ఫేర్ అధికారి సంజీవయ్య, సగరం సంగం అధ్యక్షులు రవికుమార్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్య సగర, జిల్లా కార్యదర్శి కరుణాకర్ సగర, తదితరులు మాట్లాడారు. సమీక్ష సమావేశం లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ టిడిపి రాజ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా సాగర సంగం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా జ్ఞాని, ధీక్షకు, సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి.



మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): మహా జ్ఞాని, ధీక్షకు, సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ గారి అనుమతితో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొని భగీరథ మహర్షి జయంతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భగీరథ మహర్షి మహా జ్ఞాని, ధీక్షకు, సహనానికి ప్రతిరూపం అని ఎంత కష్టాన్నయినా లెక్కచేయకుండా అనుకున్నది సాధించేవారని కొనియాడారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు,జిల్లా అధికారులు, ఐడిఓసి కార్యాలయ సిబ్బంది, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు విధులు పకడ్బందీగా నిర్వహించాలి



నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 23, ప్రజాదర్బార్: అధికారులు విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. గురువారం మద్నూర్ మండలంలోని సలబత్పూర్ వద్ద ఏర్పాటుచేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించి అధికారులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనికి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి సన్న వడ్లు రాకుండా తనిఖీలు చేయాలని అధికారులు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోనికి సన్నవడ్లు వస్తే పట్టుకుని వెంటనే సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి రాష్ట్రాలకు సన్న వడ్లు తరలించకుండా తనిఖీలు ముమ్మరంగా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తుందని, బోనస్ ను రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా అధికారు లు చూడాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎండీ.ముజీబ్, ఎన్ ఫోర్స్ మెంట్ నాయబ్ తహసీల్దార్ ఎండి ఖలేద్, వ్యవసాయ, పోలీస్, రెవిన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తోటి మెకానిక్ కుటుంబాలకు అండగా అయిజ మెకానిక్ సంఘం:



అయిజ ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గ, అయిజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన బోయ సత్యం మరియు కుర్వ భరత్ అనే మెకానిక్ లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. వీరి మరణంతో ఆయా కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉండటాన్ని గమనించిన మెకానిక్ సంఘం సభ్యులు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ రోజు అయిజ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెకానిక్ సంఘం సభ్యులందరి సహకారంతో సేకరించిన నగదును బాధిత కుటుంబాలకు అందజేశారు. సంఘం అధ్యక్షులు సుధాకర్ ఆచారి, ఉపాధ్యక్షులు దేవరాజ్,సలహాదారుడు బీచ్ పల్లి, కోశాధికారి చాంద్ మరియు కోఆర్డినేటర్ల చేతుల మీదుగా ఈ క్రింది విధంగా సాయం అందించారు,

## మహా జ్ఞాని భగీరథుడు :జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

వికారాబాద్ జిల్లాప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాదర్బార్) భగీరథుడు మహా జ్ఞాని అని పరోపకారానికి ఆయన పెట్టింది పేరని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాజశ్రీ భగీరథ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భగీరథుడు ఎంత కష్టానైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వ్యక్తిత్వం కల మహా వ్యక్తి అని కలెక్టర్ కొనియాడారు.

ఎవరైనా కఠోర పరిశ్రమ చేసిన దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని మనం చెప్పుకుంటామని కలెక్టర్ తెలిపారు. జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిపిఓ జయసుధ, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభా పతాకం

## ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే సన్మానం..

చేవెళ్ల,ఏప్రిల్ 23(ప్రజాదర్బార్ ) : విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య విద్యార్థులను శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఇదే ఉత్సాహంతో మరింత కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని సూచించారు. విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ మద్య శ్రీనివాస్, 17వ వార్డు కౌన్సిలర్ కృష్ణ నాయక్, 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి, ముడిమల్ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్,




పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, సర్దార్‌నగర్ ఏఎంసీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు ఖదీర్ పాష, ఎంఈఓ పురం దాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నపరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాతకు వెన్నుదన్నుగా ప్రజా ప్రభుత్వం

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావ



మంగపేట,ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేయడం పట్ల ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పున్నారావు మాట్లాడుతూ రైతు పక్షపాత ప్రభుత్వం అంటే ఇదే అన్నారు. చెప్పిన మాట ప్రకారం 45,11,947 మంది రైతులకు రూ. 2,206.06 కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారని మొత్తం 36,76,766 ఎకరాలకు రైతు భరోసా అందిందశీధాన్నారు. గత పాలకులు 'రైతు బంధు' పేరుతో రైతులను అనేక మోసం చేశారని . కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారని,కనీసం రైతు పొలానికి చుక్క నీళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. మన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే రెండు విడతలుగా రైతు భరోసా ఇచ్చిందని , ములుగు జిల్లాలోని ప్రాంత రైతులు అందరికీ ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని ఇది కాంగ్రెస్ పార్టీకి, రైతులకు ఉన్న అనుబంధమని కీ తాబ్ ఇచ్చారు. ఖరీఫ్, రబీ రెండు పంటలకు కలిపి ఎకరానికి రూ. 15 వేలు ఇచ్చి తీరుతామని ఇది సీఎం రేవంత్ రెడ్డి గా హామీ. మా అందరి హామని వెల్లడించారు. ఇదే ప్రజా ప్రభుత్వానికి, గత దోపిడి ప్రభుత్వానికి ఉన్న తేడాన్నారు. రైతు మొహంలో చిరునవ్వు చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పున్నారావు అభిప్రాయపడ్డారు.

## బిచ్కుందలో పొద్దుతిరుగుడు

# కోనుగోలు కేంద్రం ప్రారంభం

నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 23,ప్రజాదర్బార్: బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణంలో గురువారం ఎన్ సీసీఎఫ్ వారి సౌజన్యంతో మార్క్ ఫేడ్ ఆధ్వర్యంలో పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) కోనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పొద్దు తిరుగుడు ధాన్యం తూకం వద్ద పూజలు చేసి కోనుగోలును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను కోనుగోలు చేస్తామన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ప్రభుత్వమన్నారు. పొద్దు తిరుగుడు పంటను రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి కార్యదర్శి రాజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, రైతు సహకార సంఘం సీఈఓ శ్రావణ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే



మల్లికార్జున్,ఏఎంసీ వైస్ చైర్మన్ శంకర్,మున్సిపల్ వైస్ చైర్మన్ పడిగెల భాగ్యలక్ష్మి ప్రేమ్ సెట్, కౌన్సిలర్ లు గంగాధర్,షేక్ గూలం హుస్సేన్,ఎండీ. ముజీబ్,నౌ షా నాయక్, నాయకులు విఠల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, నాగ్ నాథ్, షేక్ అజీమ్ పటేల్, సాయిని అశోక్, విజయ్ భాస్కర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ మణికొండ వేదకుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్) : ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్, బాలారణ్య(సంప్రదాయ వ్యవసాయ క్షేత్రం)వ్యవస్థాపకులు మణికొండ వేదకుమార్ అన్నారు. ఎర్త్ డే సందర్భంగా ప్రజ్ఞాపూర్‌లోని బాలారణ్య నేచర్ సెంటర్‌లో పర్యావరణ పరిరక్షణ పట్ల తన అంకితభావాన్ని మరోసారి ప్రతిష్ఠాత్మకంగా వ్యక్తం చేశారని బాలారణ్య క్షేత్ర ప్రతినిధి తలారి స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గాలి, నీరు, భూమి వంటి సహజ వనరులను కాపాడటం మన కర్తవ్యం అని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వాన్ని అందించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ క్షేత్రంలో పెంచుతున్న చెట్లను ప్రేమతో కౌగిలించుకుని, వాటితో సంభాషిస్తూ ప్రకృతిపై తన ఆప్యాయతను వ్యక్తం చేశారని, అలాగే చెట్లతో పాటు పశువులు, జంతువులతో కూడా అనుబంధాన్ని పెంపొందిస్తూ, వాటికి అవసరమైన ఆహారాన్ని అందించి జీవరాశుల పట్ల ప్రేమను ప్రతిఫలింపజేశారని తెలిపారు. ఆవులు, గుర్రాలు, వాటి పిల్లలతో మమేకమై జీవించడం ద్వారా 'ప్రకృతి–మానవ' సంబంధాన్ని మరింత బలపరిచారని చెప్పారు. ఎర్త్ డే కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ కూలీలతో కలిసి అనేక రకాల మొక్కలను నాటారని,



కూలీలతో సమానంగా పనిచేస్తూ, వారి నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సమిష్టి కృషికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. బాలరాణ్య అభివృద్ధి దిశగా పలు రకాల వృక్షాలను నాటడం ద్వారా పర్యావరణ సంరక్షణలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో వినియోగించిన ప్లాస్టిక్ కవర్లను సేకరించి, వాటిని శాస్త్రీయంగా పారవేయడం ద్వారా భూమి కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. తన క్షేత్రంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించాలనే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# మాతృదేవోభవ ఆశ్రమంలో కేఎల్ఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాదర్బార్, బాలాపూర్, ఏప్రిల్ 23: మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ప్రజానాయకుడు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు నాదర్గుల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

జిహెచ్ఎంసి పరిధిలోని నాదర్గుల్ మాతృదేవోభవ అనాధాశ్రమంలో కెఎల్ఆర్ జన్మదిన సందర్భంగా మర్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది మానసిక అనాథలకు విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సహస్ర లింగేశ్వర దివ్య క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని రాజకీయంతో ఉన్నత పదవులు రాణించాలని పలువురు నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

మాతృదేవోభవ మానసిక
అనాథలకు నూతన ఆశ్రమం నిర్మాణం కొరకు తన వంతు సాయంగా అభాగ్యులకు అండగా ఉంటానని ఏ అవసరం వచ్చిన నేను ముందు ఉంటానని తక్షణమే 10 లక్షల రూపాయలు డొనేషన్ చేశారని ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరి తెలిపారు.

కార్యక్రమంలో నాదర్గుల్ మాజీ సర్పంచ్ మర్రి హనుమంత్ రెడ్డి, గడ్డి అన్నారం కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుట్టగళ్ల జగన్, పెత్తులఆనంద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, అశోక్, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, శ్రీధర్, మహేందర్, మురళి, చిన్న, కుమార్, తిరుపతి రెడ్డి, నాగరాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కడగండ్లు మిగిల్చిన వడగళ్ల వాన

- చేతికొచ్చిన పంట నేలమట్టం -.వరి మిర్చి ఇతర పంటలకు అపార నష్టం - భారీగా నష్టపోయిన రైతాగాం -విపరీతమైన గాలుల వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేత - పూర్తి అంధకారంలో పలు గ్రామాల ప్రజలు





ములుగు,ఏప్రిల్ 23(ప్రజాదర్బార్): ఆరుగాలం కష్టపడి పండించిన చేతికి వచ్చిన పంట ప్రకృతి వైపరీత్యం వల్ల పూర్తిగా చీడ పీడలతో నేలమట్టమయింది. అసలే పంటలకు చేద ఆపై పెట్టుబడులకు డబ్బులు ఖర్చులు పెట్టి వంటను కంటికి రెప్పలాగా కాపాడుకునే క్రమంలో దిగుబడి చేతికి వచ్చే సమయంలో ప్రకృతి గాలి దుమారం రాళ్ల వర్షం బుధవారం సాయంత్రం సుమారు రెండు గంటల పాటు ప్రచండ గాలుల తో ఉరుములు మెరుపులతో రైతన్నను ఆగమాగం చేసింది. వరి రైతులు సగం మంది వరి కోతలు కోసి రాశులుగా ఎండబోసి కొనుగోలు చేయుటకు సిద్ధమవుతున్న తరుణంలో అనుకోకుండా ప్రచండ గాలి వాన రెండు గంటలసేపు ములుగు జిల్లా మంగపేట మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలను అతలాకుతలం చేసింది. ఎండాకాలం కావడంతో రైతులు వడ్ల రాశులను పోసి ఆరబెట్టుకున్న క్రమంలో వడగళ్ల వాన కురిసింది. ఒకేసారి అనుకోకుండా కురిసిన ప్రకృతి వైపరీత్యం పై పరదాలు కప్పుకోకుండా ఉన్న వడ్లు తడిసి ముద్దయినాయి. ఇదే క్రమంలో వరి కోతకు సిద్ధమవుతున్న తరుణంలో ఈదర గాలులు రాళ్ల వర్షం కురియడంతో చేతికొచ్చిన వడ్ల గింజలు నేలమట్టమయ్యాయి. మిర్చి రైతులు తాము కోసి ఆరబెట్టుకున్న మిర్చిని అకాల వర్షం వలన తడిసి ముద్దయినాయి.

అనుకోకుండా కురిసిన వడగాళ్ల వాన తో రైతులు ఆగమాగమై ఉరుకులు పరుగులు తీశారు. విపరీతమైన గాలులతో మంగపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు రోడ్డుపై చెట్లు విరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా కమలాపురం హనుమాన్ టెంపుల్ సమీపంలో పెద్ద చెట్టు ఏటూరు నాగారం బూర్గంపాహా డు ప్రధాన రహదారిపై అడ్డంగా పడిపోవడంతో విద్యుత్ తీగలు తెగి స్తంభాలు విరిగి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఆ టెంపుల్ ముందు ఉన్న వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

బుధవారం రాత్రంతా మంగపేట కమలాపురం పోదుమూరు, గంపోని గూడెం, బోరు నరసాపురం తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచి వేయడంతో రాత్రంతా ఆ గ్రామాల ప్రజలు నిద్రాహారాలు మాని ఉక్కపోతతో జాగారాలు చేశారు. రోడ్లపై పడిన చెట్లను స్థానిక ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో పోలీసులు యుద్ధ ప్రతిపాదికన తొలగించారు. కోయని మిర్చి వరి పంటలు పూర్తిగా నేలమట్టమై వడ్ల గింజలు, మిరపకాయలు రాలిపోయాయి. మామిడి రైతులకు చెందిన కాయలు సైతం నేలమట్టమయ్యాయి.

ఇదే క్రమంలో పలు వాణిజ్య పంటలు సైతం గాలి దుమారం వడగాళ్ల వానతో అపారంగా నష్టపరిచింది. దీంతో మండలంలోని రైతాంగం చాలా నష్టపోయారు. నేలమట్టమైన పంటలను వ్యవసాయ అధికారులు రైతు సంఘాలు ఫిర్యాదులు చేయడంతో వంట నష్టశీ పై గురువారం పరిశీలించారు. ఎంత పంట నష్టం జరిగిందో రైతుల వివరాలను పంట నష్టం పై అంచనా వేశారు. విక్రమంలో పలుచోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసుల జోక్యంతో రాకపోకలను పునర్ధరించుటకు చెట్లను తొలగించి ముమ్మరంగా పనులు చేపట్టారు. ఏది ఏమైనా చేతికొచ్చిన పంట ను వడగాళ్ల వాన కడ గళ్ళ ను మిగిలించి. నష్టపోయిన రైతాంగాన్ని రెవెన్యూ వ్యవసాయ శాఖ సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించి తగు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

## - సేవాలాల్ స్టూడెంట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్

ములుగు , ఏప్రిల్ 23(ప్రజాదర్బార్): ఆర్టీసీ సమ్మె కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు బస్సులు లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారనీ తాత్కాలికంగా పోలీస్ పర్యవేక్షణలో కొన్ని ప్రైవేట్ బస్సులు నడపడం కాకుండా, పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు నడపాలని సేవాలాల్ స్టూడెంట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల కోసం చేస్తున్న ఈ సమ్మెకు వేము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి, కార్మికుల న్యాయమైన డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ కార్మికుల మధ్య చర్చలు జరిపి, త్వరలోనే ఈ



సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నామన్నారు. విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

# బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మహర్షి భగీరథుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. భగీరథ మహర్షి పట్టుదల, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కలెక్టర్ పేర్కొన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి గంగానదిని భూమికి తెచ్చిన మహనీయుడిగా భగీరథుని చరిత్రలో నిలిచిపోయారని అందుకే గొప్ప ప్రయత్నాలను భగీరథ ప్రయత్నంగా పిలుస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. లక్ష్యం పట్ల అంకితభావం, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని భగీరథుని జీవితం యువతకు గొప్ప సందేశమని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది భగీరథ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని, ఈ వేడుకల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని భగీరథుని ఆశయాలకు అనుగుణంగా సమాజంలో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భగీరథుడు భూమిపైకి గంగను తెచ్చిన మహనీయుడని, వారి త్యాగనిరతి, పట్టుదల ఆదర్శనీయమని ఎమ్మెల్సీ కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సగర కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సగర కుల సంఘాల ప్రతిపాదనలను ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నాగర్ కర్నూల్ పట్టణంలో అందుకు అవసరమైన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు సాగర్,18వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ సాగర్ సాగర సంఘం నాయకులు అల్లం రాముడు ,సీనియర్ జర్నలిస్టు సాయిలు సాగర్, లక్ష్మణ్ సాగర్ ,టౌన్ అధ్యక్షులు బాలయ్య సాగర్ ,బంగారయ్య సాగర్ ,సూరంపల్లి సుధాకర్ సాగర సంఘం నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సారపాకలో అంగన్వాడీలకు

# స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**- 84 కేంద్రాలకు డిజిటల్ బలోపేతం -- సేవలు మరింత పారదర్శకం -**
**అభివృద్ధి దిశగా బూర్గంపాడు మండలం -- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



బూర్గంపాడు: ప్రజాదర్బార్ ఏప్రిల్ 23 బూర్గంపాడు మండలం సారపాకలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ ఉపాధ్యాయులకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. మండల పరిధిలోని 84 అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులకు స్మార్ట్ ఫోన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వ సేవలు వేగంగా ప్రజలకు చేరుతాయని ఎమ్మెల్యే తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో డిజిటల్ సాంకేతికత వినియోగం పెరగడం వల్ల చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు అందే సేవలు మరింత పారదర్శకంగా మారుతాయని పేర్కొన్నారు. అలాగే అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సదుపాయం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. మండలంలో ఇప్పటికే పలు అంగన్వాడీ భవనాలు నిర్మించామని, త్వరలోనే ఐటీసీ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధులతో సారపాకలో మరో నాలుగు అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం సిడిపిఓ రేవతి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ అధికారి టీ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ ఉపేందర్, గృహనిర్మాణ శాఖ సహాయ ఇంజనీర్ ఉదయ్ కిరణ్, సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, జిల్లా కార్యదర్శి వారాల వేణు, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, సర్పంచులు మంద నాగరాజు, మంగమ్మ, పోతునూరి సూరమ్మ, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి, నాయకులు ఇంగువ రమేష్, ఎడమకంటి సుధాకర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భజన ప్రసాద్ (సోషల్ మీడియా సమన్వయకర్త దుబుకు రాము, ఎడమకంటి పిచ్చిరెడ్డి గ్రామ అధ్యక్షుడు తిరుపతి చంటి, కాటం వెంకట్రామిరెడ్డి, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి (మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ పర్యవేక్షకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

**--హైదరాబాద్ లో ప్రారంభమైన ఎన్ యుజేఐ జాతీయ కార్యవర్గ సమావేశాలు.**
**--తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.**
**--26 రాష్ట్రాల నుంచి హాజరైన మీడియా ప్రతినిధులు.**







హైదరాబాద్,/భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 23. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమావేశాలను తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్ జేయు) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం నగరంలోని చిక్కడపల్లిలో హోటల్ శ్రీ వేద ప్రీమియంలో జరిగిన ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో మీడియా "ఫోర్త్ పిలర్"గా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలపై చర్చించేందుకు ఇలాంటి జాతీయ స్థాయి సమావేశం నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మీడియా ప్రతినిధులు జర్నలిస్టుల సమస్యలపై రెండు రోజులపాటు విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి తనను ఆహ్వానించినందుకు నిర్వాహకులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలో తెలంగాణ ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే భవిష్యత్తులో జర్నలిస్టులకు మరిన్ని సంక్షేమ సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు సమాజాన్ని చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని మంత్రి వివేక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, ఎన్ యుజె(ఐ) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ జాతీయ ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పురుషోత్తం నారగౌని, తోకల అనిల్ కుమార్, స్కూల్ ఆఫ్ జర్నలిజం చైర్మన్ నాగేశ్వరరావు, ఎన్ యుజె(ఐ) కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాజు పటేల్, అరుణ్ కుమార్, స్టేట్ ఆర్గనైజేజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, స్టేట్ సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధానకార్యదర్శి దొమ్మటి రవీందర్, గట్టు రవీందర్ గౌడ్, కందికొండ మోహన్, చిర్రగోని ఉదయ్ దీర్, ఉప్పలంచి నరేందర్, పోచంపల్లి రజిత, నాగరాజు, శ్రీనాథ్, అవునురి సంపత్, గట్టు మహేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




## అన్నదాతల ప్రాణాల కాపాడేందుకు కిసాన్ మిత్ర "చడీ"

## అత్యాధునిక పరికరాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.

### రైతులు పాము కాటుకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు.



కొత్తూరు, ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్): దేశవ్యాప్తంగా రైతన్నలు పాముకాటుకు గురై లక్షలాది మంది ప్రాణాలను కోల్పోయారు. పాము కాటుకు గురై రైతులు మృత్యువాత పడకుండా కేంద్ర ప్రభుత్వం అత్యాధునిక పరికరాన్ని రూపొందించింది. ఈ అత్యాధునిక పరికరాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ అధ్యాధునిక "కిసాన్ మిత్ర చడి" పరికరాన్ని దేశ రాజధాని ఢిల్లీలోఆవిష్కరించారు. కిసాన్ మిత్రా చడి పరికరాన్ని రైతులు తమ వ్యవసాయ పొలంలోకి వారి వెంట తీసుకువెళ్లి చడీ కి ఉన్న బటన్ ను నొక్కాల్సి ఉంటుంది. చడీ కి ఉన్న బటన్ నొక్కగానే ఆ కర్ర తన పనిని ప్రారంభిస్తుంది. రైతు ఉన్న స్థలం నుంచి దాదాపు 15 లీటర్ల నుంచి 20 మీటర్ల భూమి లోపల ఉన్న విష సర్పాలు క్రిమి, కీటకాలను అది వెంటనే గుర్తిస్తుంది. వెంటనే రైతు చేతిలో ఉన్న ఈ కర్ర వైబ్రేట్ ను ప్రారంభి స్తుంది. అప్రమత్తమైన రైతు పరిసర ప్రాంతాలలో పాములు, క్రిమి, కీటకాలు ఉన్నాయని గుర్తించి వెంటనే అప్రమత్తమవుతారు. ఈ కిసాన్ మిత్ర చెడి కర్రతో రైతులు తమ విలువైన ప్రాణాలను పాముల బారిన పడకుండా కాపాడుకోవచ్చని ఈ అత్యాధునిక పరికరాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది ఈ పరికరంతో దేశవ్యాప్తంగా పాము కాటుకు గురి కాకుండా రైతులు అప్రమత్తవ్వడమే కాక ఈ పరికరాన్ని రూపొందించిన మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. త్వరలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా రైతులకు అందజేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

## ఉల్లాసంగా, ఉత్సాహంగా ఇక "ఎంజాయ్."

**నేటి నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.**

**- జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభం- రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవులు.**





కొత్తూరు, ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్): బ్యాగుల నిండా పుస్తకాలు, మోయలేక నానా తంటాలు పడుతూ ఉదయం బయలుదేరి సాయంత్రం వరకు పాఠశాలల్లో చదువులు చదివి సాయంత్రం ట్యూషన్ కు వెళ్లే విద్యార్థులకు వేసవి సెలవులు ఊరటను ఇవ్వనున్నాయి. నేటి నుంచి వేసవి సెలవులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఎంజాయ్ చేసేందుకు సిద్ధమైపోయారు. ప్రతిరోజు హడావిడన పాఠశాలలకు వెళ్లి సాయంత్రం వరకు చదువుకొని ఆయాస పడుతూ ఇళ్లకు చేరుకునే విద్యార్థులకు ప్రభుత్వం సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఒక్కరోజే పాఠశాలలు పనిచేయడంతో పలు పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పలు ఎంపీపీ, జడ్పీ హైస్కూల్, మున్సిపల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు సందడిగా జరుపుకున్నారు. ఈ విద్యా సంవత్సరం ముగుస్తుండడంతో పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు సమిష్టిగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకొని వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నేటి నుంచి జూన్ 12వ తేదీ వరకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. 10వ తరగతి చదివిన విద్యార్థులు పరీక్షలు రాయగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలు కొనసాగగా ఒంటిపూట బడుల నేపథ్యంలో విద్యార్థులకు ఉదయం 7 గంటల 45 నిమిషాల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు ప్రస్తుత విద్యాబోధన కొనసాగుతుంది. ఇప్పటికే పరీక్షలు ముగియడంతో విద్యార్థులు వేసవి సెలవుల్లో సందడిగా గడిపేందుకు సిద్ధమవుతున్నారు. పలువురు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఊర్లకు వెళ్లేందుకు సిద్ధం కాక మరికొందరు విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరై వచ్చే విద్యా సంవత్సరంలో మంచి మార్కులు సాధించేందుకు కృషి చేస్తామని చెబుతున్నారు. వేసవికాలం నేపథ్యంలో ఇళ్ల ఉన్న విద్యార్థులు పలు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనల నేపథ్యంలో తల్లిదండ్రులకు విద్యాశాఖ పలు సూచనలు చేసింది, నది, సముద్ర ప్రాంతాలకు తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్లి చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు పలుచోట్ల జరగడంతో విద్యాశాఖ అప్రమత్తమైంది. ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలను కనిపెట్టుకోవాలని సూచించింది. పెద్దలు లేకుండా కాలువలు, చెరువులు, నదులు, సముద్రపు ఒడ్డుకు అస్సలు వెళ్ళవద్దని నీటిలోతు తెలియకుండా సరదా కోసం నీటిలోకి దిగవద్దని సూచనలు చేసింది. ఎవరైనా నీటిలో మునుగుతుంటే మీరు రక్షించడానికి ప్రయత్నించవద్దని, వెంటనే పెద్దలను పిలవాలని బిగ్గరగా కేకలు వేయాలని సూచించింది.

**వేసవి నేపథ్యంలో జాగ్రత్తలు.**

ఎండల తీవ్రత అధికంగా ఉంటున్న నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో బయట తిరగవద్దని దాహం వేయకపోయినా అధికంగా నీరు తాగాలని మజ్జిగ, కొబ్బరి నీళ్ళు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. బయటకు వెళ్లినప్పుడు తలకు టోపీ, రుమాలు ధరించాలని కాటన్ దుస్తులను విద్యార్థులు ధరించాలని సూచనలను చేసింది.

**సెలవులను ఉపయోగకరంగా మార్చుకోవాలి.**

వేసవి సెలవులను దుర్వినియోగం చేసుకోకుండా ఉపయోగకరంగా మార్చుకోవాలని సూచనలు చేసింది. మొబైల్ ఫోన్లు, టీవీలు చూసే సమయాన్ని తగ్గించాలని మంచి కథల పుస్తకాలు, నీతి కథలు చదవాలని డ్రాయింగ్, పెయింటింగ్ ఆటలు లేదా కొత్త స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు.

**గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలి.**

ప్రతి ఏడాది గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవిలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తుంటారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తుంటారు. గ్రంథాలయాలలో దొరికే విలువైన పుస్తకాలు ఇతర విద్య, విజ్ఞాన పుస్తకాలు చరిత్ర తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. పెయింటింగ్ తో పాటు ఎస్సే రైటింగ్, క్విజ్ ఇతర ఆటల పోటీలు నిర్వహించటంతో పాటు మేధస్సుకు ఉపయోగపడే పలు పోటీలు చదువుకు సంబంధించిన విజ్ఞాన విషయాలు గ్రంథాలయాలలో తెలుసుకోవచ్చు. విద్యార్థులు ఈ విజ్ఞాన శిబిరాలను వినియోగించుకోవడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంఈఓ వెంకట్ రాం రెడ్డి సూచించారు

వెంకట్ రాం రెడ్డి.. ఎమ్ యి ఓ, కొత్తూరు.

## దేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం దేశ ద్రోహానికి సమానం

**బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు రణధీర్ గౌడ్.**



కొత్తూరు, ఎప్రిల్ 23 (ప్రజా దర్బార్): దేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం దేశ ద్రోహంతో సమానమని కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఆమడపురం రణధీర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అగ్రకుల వ్యక్తం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు అమడపురం రణధీర్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, భారత ప్రధాని నరేంద్ర మోడీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అమడాపురం రణధీర్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి సేవలందిస్తున్న ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రజలు అలాంటి వ్యాఖ్యలను సమర్థించరని, భవిష్యత్తులో తగిన సమాధానం ఇస్తారని అన్నారు. దేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం దేశద్రోహానికి సమానం అని విమర్శించారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోశాధికారి అమడపురం నరసింహా గౌడ్ మరియు ఎర్రవెల్లి నాగరాచారి,ఏనుగు విజయభాస్కర్ రెడ్డి వడ్ల ప్రభాకర్ మైలారం రాఘవులు,వనం శ్రీను ,హరికృష్ణ,శ్రీధర్ ,శివకుమార్ నాయక్ ,సందీప్ సింగ్ ,విక్రాంత్ ,శ్రీశైలం అప్ప ,ప్రశాంత్,బైరమణి నరసింహా ,అంబటి శ్రీశైలం మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి

# తల్లిదండ్రుల పాత్ర కీలకమైనది

**పసునూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ బల్లూరి చంద్రబాబు**



నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 23) విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకమైనదని పసునూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్లూరి చంద్రబాబు అన్నారు. నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో గురువారం ఆయన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, ప్రవర్తన, సహపాఠ్య కార్యక్రమాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్లూరి చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువులో మెరుగుపడేందుకు తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా సహకరించాలని సూచించారు. అదేవిధంగా వేసవి అభ్యాస వ్యూహం గురించి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలను నిమగ్నం చేయడం గురించి చర్చించారు. ముఖ్యంగా ప్రతిరోజూ ఆడుకోవడం, కథలు చెప్పడం, ఇంటి పనులు/వంట చేయడం, తెలుగు/ఆంగ్ల పఠనం, వార్తలు చూడటం, కథల పుస్తకాలు చదవడం. ప్రతిరోజూ పిల్లలతో ఆడుకుంటూ సమయం గడపడం,హోర్డింగ్‌లు, తెలుగు మరియు ఆంగ్ల వార్తా పత్రికలను చదవడాన్ని ప్రోత్సహించడం,:పిల్లలను సాధారణ వంట, ఇంటి పనులలో పాలుపంచుకునేలా చేయండి అని కథలు చెప్పండి పిల్లల కథలను వినండి అని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేసి, వారి అభిప్రాయాలను కూడా స్వీకరించారు. తల్లిదండ్రులు పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలరాజు విజయలక్ష్మి లింగరాజు రవి సోమసుందర్ కృష్ణ సాధన రాధా హసీనా సుమారాణి నాగరాజు వీరన్న అశోక్ పిడి మహేష్ నరేష్ వెంకన్న శ్రావణ్ లింగయ్య మహేష్ కలింగయ్య సాయిరాం వెంకటరమణ తిరుమల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



యాదాద్రి(బీబీనగర్) ప్రజాదర్బార్ ఏప్రిల్ 23 : బీబీనగర్ పట్టణ కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలు 1,2,3 లలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల్లో నేర్చుకున్న అంశాలను ఆటలు, పాటలు, కథలను తల్లిదండ్రుల ముందు పిల్లల చేత చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, ఏఎన్ఎం వసంత, అంగన్వాడి టీచర్స్ హేమలత, భాగ్యలక్ష్మి, సరస్వతి, అంగన్వాడి ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చీమలదరి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం



మోమిన్ పేట ఏప్రిల్ 23 ప్రజా దర్బార్ మోమిన్ పేట మండల పరిధిలోని చీమలదరి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎల్లకొండ కల్పన హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 30 లక్షలు, ఎంపీ నిధులు 5 లక్షలు మొత్తం 35 లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి గ్రామం వరకు సుమారు 450 మీటర్ల మేర ఈ సిసి రోడ్డు నిర్మించడం జరుగుతుందని. గ్రామ ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను తగ్గించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశంగా తెలిపారు గ్రామ అభివృద్ధే తమ ఎజెండా అని ఈ రోడ్డు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు ప్రయాణం మరింత సులభంగా మారుతుందని, అత్యవసర సేవలు కూడా వేగంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ రోడ్డు ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నామని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## చిలుకూరు మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన కమిటీ ఎన్నిక



ఏప్రిల్ 23:(ప్రజా దర్బార్) సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 చిలుకూరు మండల నూతన కమిటీ ని కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం అంజి, కోదాడ మండల గౌరవ అధ్యక్షులు అమెరబోయిన వీరబాబు, బత్తుల శీను ఆధ్వర్యంలో చిలుకూరు మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చిలుకూరు మండల ఆర్టిఐ ప్రెసిడెంట్- నూకపంగు వినోద్. వర్కింగ్ ప్రెసిడెంట్- కందుకూరు వంశీ క్రిష్ణ. వైస్ ప్రెసిడెంట్-మండవ వీరబాబు. జనరల్ సెక్రటరీ-మల్లెపంగు ఉపేందర్. జాయింట్ సెక్రెటరీ-కందుకూరి కృష్ణమూర్తి. ఆర్గనైజర్-షేక్ మీరా. కో ఆర్గనైజర్-కోల శ్రీను. కోఆర్డినేటర్-సిద్దెల రాజు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

నంగునూరు,ఏప్రిల్23(ప్రజా దర్బార్) జిల్లాలో వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్ద తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టిన తర్వాతనే ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రైతులు వరి కోత చేయగానే కొనుగోలు కేంద్రానికి కాకుండా వ్యవసాయ క్షేత్రాల వద్దనే తేమ శాతం వచ్చే వరకు అరబెట్టుకుని కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే సెంటర్ సిబ్బందిపై సమాచారాన్ని గ్రామాల్లోని ప్రతి ఒక్క రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల్లో గన్ని బ్యాగ్ లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, కంటాల, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టా కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్ఫలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్రానికి కేటాయించిన మిల్లులలో ధాన్యం దిగుమతి లో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అకాల వర్షాలు పడే ఆస్కారం ఉందని రాత్రి వేళల్లో ధాన్యంపైన టర్పాలిన్ కవర్లు తప్పనిసరిగా కప్పి ఉంచాలని రైతులకు సూచించారు.

# నేటినుంచి వేసవి సెలవులు - పిల్లలు జర భద్రం - తల్లిదండ్రులు ఇవి తప్పక చేయండి!

### మండల విద్యాధికారి ఉండేటి ఆనందకుమార్...






అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్ ) అన్నపురెడ్డిపల్లి మండల మండల వ్యాప్తంగా నేటి నుంచి పాఠశాలకు వేసవి సెలవులు ప్రారంభం కానున్నట్టు మండల విద్య అధికారి ఎంఈఓ ఆనంద్ కుమార్ తెలిపారు. నేడు చివర పని దినం కావడంతో విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టులు అందజేశారు ఈ సెలవులు జూన్ 11 వరకు కొనసాగుతున్నాయి కేవలం ప్రభుత్వ పాఠశాలకే కాకుండా అన్ని ప్రైవేటు విద్యాసంస్థలకు కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని ఆనంద్ కుమార్ అని తెలిపారు ఎంఈఓ మాట్లాడుతూ.... పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించండి కొంచెం ఇష్టం.. కొంచెం కష్టం అనుకుంటూ కొందరు, చాలా కష్టంగా పిల్లలందరూ స్కూల్?కు వెళ్తుంటారు. సంవత్సరం పాటు టీచర్ల తన్నులు, హోం వర్కుల భారాలు, స్కూల్ రూల్స్ భరించలేక విసిగిపోయిన వారంతా.. ఇవాళ్టి నుంచి “ఫ్రీ బర్డ్స్” అయిపోతారు. స్వేచ్ఛగా విహరించేందుకు ఎంతగానో ఉవ్విళ్లూరుతుంటారు. కొందరు బంధువుల ఇళ్లకు పయనమైతే, మరికొందరు సమ్మర్ క్యాంపుల్లో చేరిపోతారు. ఇంకొందరు ఇంట్లోనే సందడి చేస్తుంటారు. అయితే.. ఎవరు ఎక్కడ ఉన్నా సరే, ప్రమాదాల తీవ్రత తెలియని పిల్లలు అపాయాల బారిన పడే అవకాశం ఉంటుంది. అందుకే.. పెద్దలు వారిని కనిపెట్టుకుంటూ ఉండి తీరాల్సిందే. స్వేచ్ఛ ఇస్తూనే కాస్త కట్టడి చేయాల్సిందే. లేదంటే.. ఒక్కోసారి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఎంతగా బాధపడినా ప్రయోజనం ఉండదు. అందుకే.. వేసవి సెలవుల్లో పిల్లలు ప్రమాదాల బారిన పడకుండా ఉండటానికి తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోండి. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని పిల్లలు బావుల్లో, చెరువుల్లో ఈతకు వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎండ వేడిని తట్టుకోలేక కొందరు పెద్దలు వెళ్తుంటే.. వారి వెంట పిల్లలు కూడా వెళ్లే అవకాశం ఉంటుంది. పక్కన ఉన్నవాళ్లు వీరిని ఎంత జాగ్రత్తగా చూసుకుంటారనేది చెప్పలేం. ఒకవేళ చూసుకున్నా.. ఈత రాకుండా బావుల్లోకి, చెరువుల్లోకి దిగడం అత్యంత ప్రమాదం. కాబట్టి.. ఈత రాని మీ పిల్లలను పంపకండి. అవకాశం ఉంటే మీరే తీసుకెళ్లండి. ఈత నేర్పండి. అది అవసరం కూడా. కానీ ఒంటరిగా పంపొద్దు. పట్టణాలు, నగరాల్లోని పిల్లలు వాహనాలతో ఎక్కువగా అటాచ్? మెంట్ కలిగి ఉంటారు. పక్కవారిలా తాము రయ్యీ?మంటూ దూసుకెళ్లాలని ఆశపడుతుంటారు. అందుకే ఈ సెలవుల్లో ఎలాగైనా బైక్ నడపడం నేర్చుకోవాలని మారాం చేస్తుంటారు. అవకాశం ఉంటే మీరే నేర్పండి. లేదంటే తర్వాత నేర్పిస్తానని చెప్పండి. అంతేగానీ మీరు లేకుండా బండి చేతికి ఇవ్వకండి. ఈ రోజుల్లో పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు? ఏం చేస్తున్నారు? అనేది తల్లిదండ్రులకు పెద్దగా తెలియట్లేదు. కాబట్టి.. ఫ్రెండ్స్?తో వెళ్తామంటే ఎక్కడికి వెళ్తున్నారో కనుక్కోండి. ఎప్పుడు వస్తారో అడగండి. మానిటర్ చేస్తున్నారని తెలిస్తేనే కాస్త జాగ్రత్తగా ఉంటారు. అలాగని అథారిటీ ఉపయోగించకండి. ఫ్రెండ్లీగా ఉంటూనే విషయాలు తెలుసుకోవాలి. ఎండలో గడపడం అనేది ఎంత ప్రమాదమో పిల్లలకు తెలియదు. వడ దెబ్బ ఏకంగా ప్రాణాలనే మిగేస్తుంది. కాబట్టి.. మధ్యాహ్నం ఎండలో ఆడనివ్వకండి. నీడలోనే ఆడేలా చూడండి. తప్పకుండా తగినన్ని నీళ్లు తాగేలా చూడాల్సిన బాధ్యత పెద్దలదే. ఇది కేవలం సమ్మర్? కోసమే కాదు.. భవిష్యత్తులో కిడ్నీ సమస్యలు రాకుండా కూడా కాపాడుతుంది. ఎటూ వెళ్లనివ్వట్లేదని కొందరు.. ఎటూ వెళ్లేది లేదని ఇంకొందరు.. ఫోన్లో మునిగిపోయే అవకాశం ఎక్కువ. కాబట్టి.. వాటికి ఎడిక్ట్ కాకుండా చూడండి. ఫోన్ వాడటానికి టైమ్ పెట్టండి. ఇంత సేపే వాడాలని, ఆ తర్వాత బొమ్మలు వేసుకోవడమో, ఇండోర్ గేమ్స్ ఆడుకోవడమో చేయాలని చెప్పండి. చిన్న పిల్లలు ఇంట్లో ఉంటే అన్నీ గెలికేస్తుంటారు. కాబట్టి.. ప్రమాదకరమైన వస్తువులు వారి చేతికి అందకుండా చూడండి. అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి అగ్నిప్రమాద కారక వస్తువులను దూరంగా ఉంచండి. ఇంటిని శుభ్రపరిచే మందులు కావొచ్చు, పంటల కోసం వాడే మందులు కావొచ్చు.. ఇంట్లో విషపూరిత పదార్థాలు ఏవైనా ఉంటే వాటిని పిల్లలకు అందుబాటులో లేకుండా చూసుకోండి. లేదంటే.. వాటిని తినే ఛాన్స్ ఉంటుంది. కిటికీలు, తలుపులకు లాక్ : పిల్లలు ఇంట్లో కిటికీలు, తలుపులు పట్టుకొని వేలాడుతుంటారు. మరికొందరు బాల్కనీలోనూ ఆడుతుంటారు. ఈ క్రమంలో కాళ్లు, చేతులకు దెబ్బలు తగలడం.. లేదంటే పై నుంచి కిందపడిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. వారితో గడపండి: ఏడాది పొడవునా వారు స్కూళ్లో, పెద్దలు ఆఫీసులో, ఇంట్లో ఉండిపోతారు. ఇప్పుడు వారితో గడిపే టైమ్ వచ్చింది. కాబట్టి.. వారిని అలా వదిలేయకుండా ప్రేమగా వారితో గడపండి. టైమ్ లేదని చెప్పకండి. మనసుంటే మార్గం ఉంటుంది. వారితో ప్రేమగా ఉంటేనే.. పెద్దలతో బంధం బలపడుతుంది. ఈ జాగ్రత్తలు పాటిస్తూ.. ఈ సమ్మర్?లో పిల్లలతో ఎంజాయ్ చేయండి. సేఫ్?గా ఉండండి.

## హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




హుజూర్నగర్: ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్) హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుక కోర్టు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రతినిధులతో ఎన్నికల అధికారులు నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నారపరాజు శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. నూతన కార్యవర్గానికి బార్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయం ఉన్న చోటనే సమాజం సురక్షితంగా ఉంటుందని ఆ న్యాయాన్ని కాపాడే న్యాయవాదుల సంఘం ఐకమత్యంతో సేవా దృక్పథంతో ముందడుగు వేసినప్పుడే బార్ అసోసియేషన్‌కు అసలైన నూతన దశ,దిశ ఏర్పడుతుందని అన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని ముఖ్యంగా ?న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, కోర్టు ప్రాంగణంలో మౌలిక వసతులు కల్పిస్తామని జూనియర్ న్యాయవాదులకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. బార్ బెంచ్ మధ్య సామరస్య పూర్వక సంబంధాలను కొనసాగిస్తూ కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందేలా దృష్టి సారించనున్నట్లు నారపరాజు శ్రీనివాసరావు తెలిపారు.సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ నిబద్ధత, అనుభవం గల నారపరాజు శ్రీనివాసరావు నేతృత్వంలో బార్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. పాత కమిటీ సభ్యుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన కమిటీ ఎన్నిక..



ఏప్రిల్ 23:(ప్రజా దర్బార్) సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 చిలుకూరు మండల నూతన కమిటీ ని కోదాడ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అమెరబోయిన వీరబాబు, బత్తుల శీను ఆధ్వర్యంలో చిలుకూరు మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చిలుకూరు మండల ఆర్టిఐ ప్రెసిడెంట్- నూకపంగు వినోద్ వర్కింగ్ ప్రెసిడెంట్- కందుకూరు వంశీ క్రిష్ణ వైస్ ప్రెసిడెంట్-మండవ వీరబాబు జనరల్ సెక్రటరీ-మల్లెపంగు ఉపేందర్ జాయింట్ సెక్రెటరీ-కందుకూరి కృష్ణమూర్తి ఆర్గనైజర్-షేక్ మీరా కో ఆర్గనైజర్-కోల శ్రీను కోఆర్డినేటర్-సిద్దెల రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## అంగన్వాడీలో పోషణ్ పక్వాడ కార్యక్రమం



నాగారం ప్రజా దర్బార్ ,(ఏప్రిల్ 23) నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడి1,2 కేంద్రాలలో గురువారం పోషణ పక్వాడ ప్రోగ్రాం చేయడం జరిగింది.గ్రామ సర్పంచ్ సంధ్యగోవర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం యొక్క ఉద్దేశం గ్రామాలలో గర్భిణీలు,బాలింతలు రక్తహీనతతో ఉండకూడదని పోషణ పక్వాడ ప్రోగ్రాము సంవత్సరానికి రెండుసార్లు చేయడం జరుగుతుందని,తల్లులకు గ్రామాల్లో దొరికే పండ్లు,కూరగాయలు వాటిలో ఎక్కువ విటమిన్లు ప్రోటీన్స్ ఉంటాయని తెలిపారు.చిరుధాన్యాలు జొన్నలు,రాగులు, సద్దలు,ఊదలు,కొర్రలు, వాటిని ఎలా ఉపయోగించుకోవాలో అదేవిదంగా జంక్ ఫుడ్ పిల్లలకు పెట్టవద్దని పిల్లలకు స్నాక్స్ రూపంలో పల్లి పట్టీలు,రాగి లడ్డూలు నువ్వుల లడ్డులు ఇవ్వాలని చెప్పడం జరిగింది.అదేవిదంగా అంగన్వాడీ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం మంజుల,లక్ష్మణ్ రావ్ స్వరూప జీపీవో జోగారావ్ ఏఎన్ఎం నాగమణి ఆశా వర్కర్స్ మట్టమ్మ, నాగమణి విఓలు అంగన్వాడీ టీచర్లు సీతమ్మ,జయమ్మ గర్భిణీ స్త్రీలు విద్యార్థులుతల్లులు వార్డు మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు

## పోషకాహారంపై అవగాహన -- పోషణ పక్షం ముగింపు



మేళ్లచెరువు: ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు మండలంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం అవసరం, అలాగే పోషకాహార లోపం వల్ల పిల్లలు గర్భిణీ స్త్రీలకు తలెత్తే ఆరోగ్య సమస్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన పోషణ కార్యక్రమాలు, తీసుకున్న చర్యలు వాటి ఫలితాలను వివరించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించగా, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ-స్కూల్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ త్రివేణి, టీచర్ ప్రియాంక, ఆయా, పిల్లలు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష మల్లెల పుష్పార్చన



నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;మండల కేంద్రంలో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం లక్ష మల్లెలతో పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయమే పంచామృతాలతో బాబావారికి అభిషేకం నిర్వహించారు అనంతరం లక్ష మల్లెపూలతో బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు నారాయణపురం గ్రామానికి చెందిన కాపర్తి వెంకటేశ్వర్లు లక్ష్మీ దంపతులు లక్షమల్ల పుష్పార్చన కార్యక్రమానికి దాతృత్వం చాటుకున్నారు సిరిపురం సర్పంచ్ వెంబటి రామారావు మణి మందిర పూజారి రాజశేఖర్ శర్మ సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం.వి.రామారావు మహేష్ అప్పారావు మోహన్ రావు సూర్యప్రకాశరావు దయాకర్ చి ల్లంచర్ల సత్యనారాయణ దివ్వెల శ్రీనివాస్ బోనగిరి ఉపేందర్ కృష్ణమూర్తి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్షమల్లెపూలల కార్యక్రమానికి దాతృత్వం చాటుకున్న ప్రాపర్తీ వెంకటేశ్వర్లు లక్ష్మీ దంపతులకు అదేవిధంగా ఇటీవల భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతకం సాధించిన వందనపు శృతి చంద్రమోహన్లను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## నారాయణపురం లో ఘనంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమం... సూపర్వైజర్ సునీత....

ఏప్రిల్ 23:(ప్రజా దర్బార్) చిలుకూరు మండలం నారాయణపురం లో పోషణ పక్వాడ్ లో కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ సునీత, టీచర్లు గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నుండి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించనున్నట్లుగా తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోష్ కమిషన్ కాదు."పీసీసీ కమిషన్".

# కేసీఆర్ కుటుంబంపై లక్ష్యంగా గోష్ కమిషన్

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శలు

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికలు తప్పుడు వివరాలపై ఆధారపడి ఉన్నాయని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించినది "పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ కమిషన్‌గా మారింది" అని మండిపడ్డారు. గోష్ కమిషన్ చర్యలు పూర్తిగా కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నవేనని ఆయన పేర్కొన్నారు.బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు.టీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి భయపెట్టాలనే కాంగ్రెస్ ప్రభుత్వ యత్నాలు విఫలమవుతాయని, తాము ఎలాంటి ఒత్తిడికీ లోనుకాకుండా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, ధాన్యం కొనుగోలు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థుడిగా నిలిచారని విమర్శించారు.భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో జరిగిన ఘటనలపై చర్యలు తీసుకోకపోవడం ఎందుకని ప్రశ్నించిన మల్లయ్య యాదవ్, కేసీఆర్‌పై మాత్రం ప్రత్యేకంగా దృష్టి పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలు సస్యశ్యామలంగా మారి,



తెలంగాణ దేశంలోనే వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు.ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై టీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆయన చెప్పారు. జగిత్యాలలో కేసీఆర్ నిర్వహించిన సభతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని తెలిపారు.ఈ సందర్భంగా కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన లేళ్ళ బిక్షంను టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, అనంతల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నలమాధ నారాయణరావు, దొడ్డి నరసింహారావు, షేక్ జలీల్, కందిబండ సత్యం, కోలా ఉపేందర్, దున్న సుధాకర్, మేకల గంగరాజు, మేకల వీరబాబు, కాసాని ఉపేందర్, పుట్ట సీతయ్య, లేళ్ల లింగయ్య, రణబోతు రామ్ రెడ్డి, లేళ్ల వెంకన్న, చింతకుంట్ల వెంకటరెడ్డి, ధనియాకుల కృష్ణమూర్తి, లేళ్ల వీరబాబు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# హుజుర్ నగర్ ఏరియా ఆసుపత్రికి

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### - వైద్యులు రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలి- తనిఖీ సమయంలో అందుబాటులో లేని డాక్టర్లు- డాక్టర్ల గైర్హాజరు పట్ల కలెక్టర్ ఆగ్రహం

హుజూర్నగర్: ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్) హుజుర్ నగర్ ఏరియా ఆసుపత్రికి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్యులు రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, లేదంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. కలెక్టర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది సమయం కాకముందే విధుల నుంచి వెళ్లిపోవడంపై కలెక్టర్ వివరాలను ఆరా తీశారు. అనంతరం డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బాంక్ కేంద్రలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు విధి నిర్వహణలో సమయానికి రోగులకు అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఓపి విభాగంలో సమయపాలన పాటించని డాక్టర్లను, కాంట్రాక్టు డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సంబంధిత సూపరెండేంట్ ని ఆదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తి నివేదికను అందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని. సాధారణ ప్రసవాలు అధికంగా జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణపై శానిటేషన్ సిబ్బందిని, నర్సింగ్ ఆఫీసర్లను అభినందించారు. కాయకల్పలో అవార్డ్ పొందాలని ఆకాక్షించారు.మెరుగ్గా పారిశుధ్య పనులను నిర్వహించి ఆసుపత్రి



పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగం, ఓపి విభాగం, బ్లడ్ స్టోరేజి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న ఓపి బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సిటీ స్కాన్ మిషన్ పని తీరును పర్యవేక్షించారు. టి హబ్ నిర్వహణలో ఉన్న లోపాలను అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, సూపరెండేంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రవి కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ వనజ, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలెఅన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో

# 85 చిత్ర పటాలు ఆవిష్కరణ....



ఏప్రిల్ 23:(ప్రజా దర్బార్) చిలుకూరు మండలం పాలెఅన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో జాతయ నాయకులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారుల చిత్ర పటాలను ఆవిష్కరణను ప్రారంభిస్తున్న తహసీల్దార్, సర్పంచ్ పాలెఅన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో దాతలసహాకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన 65 జాతీయ నాయకులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారుల చిత్ర పటాలను గురువారం తహసీల్దార్ ధృవకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఆదర్శనీయం అయిన జాతీయనాయకులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు తదితర నాయకుల చిత్ర పటాలను ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. ఎంఈవో గుజ్జుల నరసింహారెడ్డి, సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గంద్ర లింగస్వామి, ఆర్ఎ మంత్రిప్రగడ సీతరామచందర్రావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



రాయపోల్, ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని విక్రయించి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు వారి ధ్యానం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు రాయపోల్ మండల కేంద్రంలోని మండల స్పెషల్ ఆఫీసర్ ఏ డి ఏ బాబు నాయక్, గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రారంభించారు , మండలంలోని వివిధ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల సర్పంచులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ బాబు నాయక్ సర్పంచ్ మాసంపల్లి రాజు ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ. రైతులు తమ వారి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మద్దతు ధర అందించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389 లు కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.2,369లు మద్దతు ధర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి ,మండల వ్యవసాయ అధికారి నరేష్, మహిళ సమైక్య సభ్యులు లక్ష్మి ,స్వరూప, ఇంచార్జ్ ఎంపీఓ గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి, ఉప సర్పంచ్ హనుమంతు రాజు, వార్డు సభ్యులు మాసంపల్లి యాదగిరి, గూని ప్రభాకర్, రాములు, హమాలి కార్మికులు బ్యాగరీ స్వామి, మల్లేశం, అర్జున్, సి ఏ నరసింహులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీడీ స్క్రీనింగ్ అలసత్వంపై

# ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): ఎన్సిడి స్క్రీనింగ్ (అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు) జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వైద్యులు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించి జిల్లాలో నిర్వహించిన ఎన్సీడీ స్క్రీనింగ్ టెస్టులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రజల ఆరోగ్య సంరక్షణ దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్య పరిస్థితిలను తెలుసుకుంటే వారికి సమయానికి అందించాల్సిన వైద్య సహాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎన్సీడీ స్క్రీనింగ్ చేసి వ్యక్తిగత హెల్త్ ప్రొఫైల్ ను సిద్ధం చేస్తుందని అన్నారు. ఎన్సిడి స్క్రీనింగ్ ద్వారా బీపీ, షుగర్ తో పాటుగా ఓరల్ క్యాన్సర్ టెస్ట్, బ్రెస్ట్ మరియు సర్వైకల్ క్యాన్సర్ టెస్ట్ చేసి గుర్తించిన వారికి అవసరమైన వైద్య సేవలు క్రమం తప్పకుండా వైద్యాధికారులు అందించాల్సి ఉంటుందని అన్నారు. కానీ జిల్లాలో చేపట్టిన ఎన్సీడీ స్క్రీనింగ్ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తు వైద్యశాఖ అధికారులు అలసత్వం ప్రదర్శించి అందరికి వైద్య పరీక్షలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోనిసెంటర్ల వారిగా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి 30 సంవత్స రాలు దాటిన ప్రతి ఒక్కరికి ఎన్సీడీ స్క్రీనింగ్ చేసి పీహెచ్సీ వైద్యాధికారి లాగిన్ ద్వారా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని, మరొకసారి అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, ఎన్ సిడి ప్రోగ్రాం ఆఫీసర్, అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వైద్యులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం --

# నిరుపేదల గృహ స్వప్నం సాకారం

దౌల్తాబాద్ ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్) తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇండ్లు లేని నిరుపేదలకు శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు గొల్ల పుష్ప రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీనివాస్ రెడ్డి, పేద ప్రజల గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మరో విడతగా మరిన్ని ఇండ్లు మంజూరు చేసి, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నిజం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలిచి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి



అనురాధ రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్ కుమార్, శేరిపల్లి సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు నాగరాజు, నాయ

# ఆర్టీసీ కార్మికుల సమ్మె న్యాయమైనది

## హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్) ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా మాజీ శాసన సభ్యులు హుస్నాబాద్ వొడితల సతీష్‌కుమార్ హాజరై కార్మికులకు సంఘీభావం తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా కార్మికులను అణచివేయడం, కూర్చోవడానికి వేసిన తార్పాలిన్‌లు తొలగించడం సరైంది కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వంలోకి రాకముందు ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా మాట్లాడిన వీడియోను విలేకరుల ముందు ప్రదర్శిస్తూ, ఇప్పుడు అధికారంలో ఉన్నందున అదే హామీలను అమలు చేయాలని కోరారు. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ప్రైవేటీకరణకు అవకాశం కల్పించడం సరైంది కాదని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన విలీన ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను




నిలబెట్టుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తాను వ్యక్తిగతంగా, బీఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆర్టీసీ జేఏసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు

# కేంద్రాల ప్రారంభం చేసిన ఎమ్మెల్యే.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 23. గణపురం మండలంలోని జంగుపల్లి,బస్వరాజపల్లి, ధర్మారావు పేట,నగరంపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని సూచించారు.ఈ కేంద్రాల ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభిస్తాయని, మధ్యవర్తుల సమస్యలు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులకు తక్షణ చెల్లింపులు, రవాణా సౌకర్యాలు వంటి అనేక ప్రయోజనాలు అందుతాయని వివరించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎటువంటి కోతలు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన



అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణా స్తంభించిన

# ప్రభుత్వానికి పట్టింపు లేదు..!

**-- ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం..!-- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి డిమాండ్లను పరిష్కరించాలి..!-- బుర్ర శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక స్టేట్ జనరల్ సెక్రెటరీ**

హుస్నాబాద్, ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రవాణా స్తంభించిపోయి సామాన్య ప్రజలు ఎటు వెళ్లాలన్నా ప్రయాణించాలన్న తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం పట్టింపు లేదని,ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక స్టేట్ జనరల్ సెక్రెటరీ, బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. గురువారం హుస్నాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం మద్దతు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర చాలా కీలకమని బస్సులు ఆగితే ప్రజా రవాణా స్తంభించితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని, అలాంటి ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు. కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ సంఘాలను ఏర్పాటు చేస్తామనే న్యాయపరమైన హామీలు ఇవ్వడం జరిగిందని ఇప్పుడు ఆ హామీలను తుంగలో తొక్కి కార్మికుల పట్లమొండి వైఖరిని చూపించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు..? ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని వెంటనే సమ్మెను విరమింప చేసే విధంగా ఆర్టీసీ జేఏసీ నాయకులను చర్చలకు



పిలవాలని, ముఖ్యమంత్రి రవాణా మంత్రి చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల పట్ల ఏమాత్రం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్న వెంటనే ప్రభుత్వంలో విలీనం చేసి పేస్కేల్ అమలు చేసి మిగతా డిమాండ్లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేకూర్చాలని ఆయన అన్నారు. లేని పక్షంలో ఆర్టీసీ కార్మికుల పక్షాన సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాదెపాక రవీందర్, ఆర్టీసీ జేఏసీ హుస్నాబాద్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,నాయకులు రామ్మోహన్ రెడ్డి,మహిళా నాయకురాలు శైలజ, జ్యోతి ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మార్క్సిజం లెనిజం మావో

# ఆలోచనలు కొనసాగిద్దాం ...

కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 23 మార్క్సిజం లెనిజం మావో ఆలోచన సిద్ధాంతవిధాన వెలుగులో పోరాటాలు కొనసాగిద్దాం అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి ఏనుగుల ప్రకాష్ అన్నారు..కారల్ మార్క్స్ మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతిని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని గురువారం సింగరేణి మండలం మాదారం పేరుపల్లి గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగింది..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటం నక్సల్బరీ శ్రీకాకుళం జల్ జంగిల్ జమీన్ కొమరం భీమ్ పోరాటాల స్ఫూర్తితో భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం నయా రివియనిస్టు విధానాలకు వ్యతిరేకంగా సాయుధ ప్రతిఘటన పోరాటాల ద్వారానే ఈ దేశ విముక్తి లక్ష్యంగా 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల వెలుగులో కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని నేటి వరకు రాజ్యం జరిపిన దాడులలో ఎన్కౌంటర్లో వివిధ రూపాలలో దాదాపు 15వేల మంది వీరులు వీర వనితలు అమరులై ఆత్మ బలిదానాలు చేశారన్నారు. నేడు కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలపై ఫాసిస్టు ధమలకాండ కొనసాగిస్తూ హిందుత్వ మనువాద సిద్ధాంతాన్ని ఆచారాలను ప్రజలపై నిర్బంధంగా రుద్దుతూ ప్రశ్నించే గొంతులను



నొక్కి వేస్తున్నారని, ఆదివాసులు గిరిజన మైనార్టీ దళిత క్రిస్టియన్ల పై నిత్యం వివిధ రూపాలలో దాడులు కొనసాగిస్తూ ధమనకాండ మానవ హననం కొనసాగిస్తుందన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను భూములను కనీసంపదను బహుళజాతి కంపెనీలకు ప్రైవేటు వ్యక్తులకు ఆదాని అంబానీలకు తాకట్టు పెట్టినారని దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై పోరాటాలలో ప్రజా ఉద్యమాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, బి వీరు, కావేటి నాగేశ్వరరావు, వై జానకి, గడ్డం వెంకన్న, అల్లెం గురవయ్య, బైరుమల్ల లక్ష్మయ్య, చంద్రయ్య, సుగుణ, మంగమ్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాల, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్ 23. భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ పథకాల కిందలబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. అమ్మాయిల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా కుటుంబాలపై భారం తగ్గించడమే ఈ పథకాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందిస్తాం అని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం



చేపట్టిన ప్రతి పథకం ప్రజలకు ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ తహశీల్దార్ లక్ష్మి రాజయ్య,, కౌన్సిలర్స్ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న,పొద్దుతిరుగుడు

# కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

బెజ్జంకి ఏప్రిల్ 23(ప్రజాదర్బార్): మొక్కజొన్న,పొద్దుతిరుగుడు పంటల కొనుగోళ్లను ప్రభుత్వం వేగవంతం చేయాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు.మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను గురువారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వ కాలంలో రైతులకు కొనుగోళ్లల్లో ఇబ్బందులు కలగకుండా చూశామన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందన్నారు. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంటల రైతులు తీవ్ర ఇబ్బంధులకు గురౌతున్నారన్నారు.గత ప్రభుత్వంలో పొద్దుతిరుగుడు పంటకు పొత్రాహం అందించామన్నారు.పార్లమెంట్ సభ్యులు,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ తీసుకొని కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.కేంద్ర ప్రభుత్వం పొద్దు తిరుగుడు కొనుగోళ్ళ కోటా ముగిసిందనడం సరికాదన్నారు.వ్యవసాయ



మార్కెట్ లో రైతులకు కనీస వసతులు లేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,మండల బీఆర్ఎస్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో ప్రభుత్వ భూములపై

# కబ్జాలు మళ్లీ ముదురుతున్నాయా...

**సర్వే నెంబర్ 328లో బోర్డు మాయం... ఆక్రమణలకు మార్గం సుగమం...**

తుర్కయంజాల్, ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్) ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్, తొర్రూరు డివిజన్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతున్నాయనే ఆరోపణలు మళ్లీ గట్టిగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సర్వే నెంబర్ 328లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమి చుట్టూ జరుగుతున్న పరిణామాలు స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. కోట్ల రూపాయల విలువ గల ఈ ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నప్పటికీ, వెంచర్ అభివృద్ధి పేరుతో ఆ భూమిని ప్లాట్లుగా విభజించి, విక్రయాలకు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. దీనికి అనుగుణంగా రహదారులు కూడా ఏర్పాటు చేసి, భూమి విలువను పెంచే ప్రయత్నం జరుగుతోందని స్థానికులు అంటున్నారు. ఈ అక్రమాలపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో గత నెలలో అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ అధికారులు స్పందించి, ఆ భూమి ప్రభుత్వానికి చెందిందని స్పష్టంగా తెలియజేస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. అయితే, ఆ బోర్డు కొన్ని రోజులకే అనుమానాస్పద పరిస్థితుల్లో మాయం కావడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. రాత్రికి రాత్రే దుండగులు బోర్డును తొలగించడం వెనుక పెద్ద కుట్ర ఉందని స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పలువురు స్థానికులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ మరియు ఆదిభట్ల సర్కిల్ అధికారుల మధ్య సమన్వయం లోపం కారణంగా ఇలాంటి అక్రమాలు



పెరుగుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో మరిన్ని విలువైన భూములు ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై, పూర్తి స్థాయిలో రికార్డులను పరిశీలించి, ఆ భూమిని రక్షించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సర్వే నెంబర్ 328 భూమికి తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, భూమి చుట్టూ శాశ్వత ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అక్రమంగా ప్లాట్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని,మాయం చేసిన బోర్డును మళ్లీ ఏర్పాటు చేసి భూమి స్థితిని స్పష్టం చేయాలని, తుర్కయంజాల్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే, అక్రమ ఆక్రమణలు మరింత విస్తరించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు

# కాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు..!

**-- రాజకీయ అవసరాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ప్రచారం..!!--**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

హుస్నాబాద్ ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్) ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన స్టే బీఆర్ఎస్ పార్టీ నిజాయితీకి నిదర్శనమని, రాజకీయ కక్షసాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తు రైతులను ఆగం చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేస్తు సాగునీటిని విడుదల చేయాలని, రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదని, ముమ్మాటికీ పీసీసీ నివేదికని బీఆర్ఎస్ పార్టీ ముందు నుంచి చెబుతున్న మాట ఇవ్వాళ అక్షరాలా నిజమని తేలిపోయిందని, భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని, ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలకు బ్రేక్ పడినట్లయిందని ఆయన అన్నారు.



# అదృశ్యమైన వ్యక్తి జాడేలేదు

## జాడ కోసం కుటుంబ సభ్యుల ఆందోళన

దండేపల్లి, ఏప్రిల్ 23(ప్రజా దర్బార్) : ఒక సామాన్య కుటుంబంలో ఆశల పల్లకిలా ఉండాల్సిన ఆ వ్యక్తి అదృశ్యం కావడంతో ఆ ఇంట్లో చీకట్లు ముసిరాయి. రోజుల తరబడి సాగుతున్న నిరీక్షణ, కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు.బాట వైపు ఆశగా చూస్తున్న కళ్లు... ఇది ప్రస్తుతం అదృశ్యమైన దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన గూడ మల్లేష్ కుటుంబ పరిస్థితి. ఈ నెల 16 న కొంత మంది వ్యక్తులతో జన్నారం మండలం రాంపూర్ గ్రామ శివార్లలో పత్తాల ఆడుతుండగా టార్చ్ లైట్లు రావడంతో పోలీసులు వచ్చారనే భయంతో పరుగులు పెట్టారు. వచ్చింది పోలీసులు కాదని రైతులు అని తెలవడంతో అతనితో పరుగులు పెట్టిన మిగిత వారు ఇళ్ళకు చెరుకున్న మల్లేష్ మాత్రం రాలేదు.17 న మల్లేష్ భార్య సుజాత జన్నారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై ఉదయ్ కిరణ్ అదృశ్యం కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో గాలింపు చెపట్టిన జాడ దొరకడం లేదు. ఒక్క పక్క పోలీసులు, స్నేహితులు, బంధువులు, తెలిసిన చోటల్లా వెతికినా ఫలితం లేకపోవడంతో ఆతని కుటుంబ సభ్యుల గుండె కోత వర్ణనాతీతంగా మారింది. మా నాన్న ఎక్కడున్నా క్షేమంగా తిరిగి వస్తే చాలు అంటూ వారు పడుతున్న ఆవేదన



చూసేవారిని కలిచివేస్తోంది. మంచిర్యాల ఎసిపి ప్రకాశ్ నేతృత్వంలో లక్సెట్టిపేట సిఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ లు ప్రత్యేక బృందాలు,డ్వాగ్ స్కాడ్,డ్రోన్ కెమారాల సహాయంతో గాలింపు చేపట్టిన ఫలితం మాత్రం కనిపించడం లేదు.ఎది ఎమైన ఇలా వ్యక్తి అదృశ్యం మిస్టరిగా మారడంతో అటు కుటుంబ సభ్యులు, బంధువులు, అతని స్వగ్రామంలో ఆందోళన నెలకొంది.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:

**-- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.**



దౌల్తాబాద్ ఏప్రిల్ 23(ప్రజాదర్బార్) ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రంను దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి లతో కలిసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన వడ్లకు సరైన ధర లభించేందుకు ప్రభుత్వం సంబంధిత సమస్యలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు మధ్యవర్తుల ద్వారా రైతులు నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకోవడం వల్ల వారికి అధిక లాభం చేకూరుతుందని చెప్పారు రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ ముచ్చమరి అనురాధ రమేష్, ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్ కుమార్, ఏపీఎం మహిపాల్,సీసీలు బాలరాజ్,వార్డు సభ్యులు, నాగరాజ్, శ్రీకాంత్, నాయకులు జేర్కపల్లి పవన్ కళ్యాణ్, మల్లేష్ ఏసు,ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ డిజిటల్ ఎక్సరే ద్వారా టీబీ నిర్ధారణ

మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్ 23 :- 'టీబీ ముక్త్ భారత్' (క్షయ రహిత భారత్) లక్ష్యంలో భాగంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మొబైల్ డిజిటల్ ఎక్సరే వాహనం ద్వారా టీబీ ఉచిత నిర్ధారణ పరీక్షలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షించారు.డాక్టర్ రవి మాట్లాడుతూ.. టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, పూర్తిస్థాయి చికిత్స అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అత్యాధునిక డిజిటల్ ఎక్సరే సదుపాయం ఉన్న ఈ మొబైల్ వాహనం మరిపెడ మండలంలోని మరిపెడ ఎల్లంపేట, తాళ్లవుకల్, వీరారం గ్రామాల్లో నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఈ శిబిరానికి వచ్చి ఉచితంగా ఎక్సరే పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగా మందులు, పౌష్టికాహారం కోసం



ఆర్థిక సహాయం అందజేస్తామని వెల్లడించారు. పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, టీబీ సూపర్వైజర్ ఆచార్యులు,ఎక్సరే టెక్నీషియన్ విజయకుమార్ ఏఎన్ఎం అశ్విని, ఆశా కార్యకర్తలు లలిత, జ్యోతి, మంగమ్మ, శ్రీజ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు అడ్డా స్థలం కేటాయించాలి

## సిఐటియు దుండిగల్ గండిమైసమ్మ మండల కన్వీనర్ బోడిగే లింగస్వామి



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,23,గండిమైసమ్మ చౌరస్తాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు అడ్డా స్థలం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అడ్డా స్థలం కేటాయించాలని అదేవిధంగా ఐదు రూపాయల భోజనం కేంద్రాన్ని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ లింగం ప్రసాద్ ప్రెసిడెంట్ రాజు అదేవిధంగా అడ్డా నాయకులతో కలిసి దుండిగల్ ఉప కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు వందల సంఖ్యలో గండిమైసమ్మ చౌరస్తాలో నిలబడడం వలన ప్రమాదాల గురవుతున్నారని ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని తెలిపారు తక్షణమే అడ్డా స్థలం కేటాయించాలని కోరారు అదేవిధంగా విపరీతమైన ఎండలతో ప్రజలు కార్మికులు అల్లాడుతున్నారని తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు కార్మికులకు రోజు పనులు లేక పస్తులతో జీవితాలు కొనసాగిస్తున్నారని తెలిపారు తక్షణమే ఐదు రూపాయల ఇందిరమ్మ క్యాంటీన్ భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని కార్మికులను ఆకలి నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని తెలిపారు పై సమస్యలన్నీ విన్న ఉప కమిషనర్ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అడ్డా నాయకులు బాలరాజ్ ఎన్ రాజు సంజయ్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి,

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,23,ఆర్టీసీ కార్మికుల రెండో రోజు సమ్మెలో భాగంగా జీడిమెట్ల డిపో ఎదురుగా జరిగిన ఆర్టీసీ కార్మికుల ఆందోళనకు సిపిఐ మరియు ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పెండింగ్లో ఉన్న రెండు పీఆర్సీలను ఇస్తామని, యూనియన్ లను పునరుద్ధరిస్తామని తదితర 32 హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ వాటి అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని, గత సంవత్సర కాలంగా ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి విన్నవిస్తుంటే పట్టించుకోకపోవడం వల్లే నేడు ఆర్టీసీ కార్మికులు అనివార్యంగా సమ్మెళకు వెళ్లాల్సి వచ్చిందని దీన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వము అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ కార్మికులు కష్టనష్టాలను ఓర్చుకొని సమ్మెను విజయవంతం చేస్తున్నారని ఈ సమ్మె ఒక చారిత్రాత్మకంగా మిగిలిపోయేలా కావాలని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దాన్ని కార్మికులపై నెట్టడం అన్యాయమని దాని బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది కాబట్టి వెంటనే చర్చలకు పిలిచి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు ఏఐటియుసి ఇతర అనుబంధ సంఘాలన్నీ సంపూర్ణ మద్దతు



తెలియజేస్తుందని వారి ఉద్యమాలలో కూడా రానున్న రోజుల్లో స్వయంగా పాల్గొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు,మండల సహాయ కార్యదర్శి హరినాథ్ మాట్లాడుతూ సమ్మె కార్మికులకు కొత్త కాదని ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినప్పటికీ సమ్మె లో అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేస్తున్నారని, సమ్మెను విజయవంతం చేసుకునే బాధ్యత కార్మిక లోకానికి ఉందని వారికి పూర్తిగా సిపిఐ మరియు ఏఐటీయూసీ సహకరిస్తుందని అన్నారు. ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, జేఏసీ నాయకులు రాజు, ఎంప్లాయిస్ యూనియ న్ కార్యదర్శి డానియల్ నాయకులు గోవర్ధన్ గీత ఖయ్యూం రాజేష్ నారాయణ నాతో పాటు వందలాది మంది ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## --గడప లోపల కులం

# గడప దాటితే హిందువులం

## --కొందుర్గులో ఘనంగా హిందూ సమ్మేళనం -- సమైక్యతకు పిలుపు

కొందుర్గు ఏప్రిల్ 23(ప్రజాదర్బార్):-కొందుర్గు, రామచంద్రపురం, రేగడి చిలకమర్రి ఉపమండలాల పరిధిలోని హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి, సమైక్యంగా ముందుకు నడిపించాలనే ఉద్దేశంతో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన కొందుర్గులో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. --"గడప లోపల కులం... గడప దాటితే హిందువులం, ప్రియబంధువులం'' అనే నినాదంతో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం ప్రాంతీయంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశానికి ఆత్మగా నిలిచిన హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజం పరిరక్షణకు సమైక్యత ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజంలో ఉన్న విభేదాలను పక్కనబెట్టి, పరస్పర గౌరవభావంతో, ఏకతా భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 1925లో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ 100 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఎదురవుతున్న సామాజిక, సాంస్కృతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ సమ్మేళనం ద్వారా హిందూ సమాజంలో గౌరవభావం, సేవాగుణం, స్వధర్మంపై అంకితభావం పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా ప్రతి హిందూ బంధువు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.


--కార్యక్రమ వివరాలు:

--స్థలం: శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణం, కొందుర్గు

తేదీ: 27-04-2026, సోమవారం

సమయం: సాయంత్రం 6:00 గంటలకు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ అష్ట తీర్థ స్వామి వారు, వికారాబాద్ జిల్లా సిరిపురంలోని మంగళా శక్తీ పీఠం నుండి విచ్చేసి



హిందూ సమ్మేళనం
ఆహ్వానము
కొందుర్గు, రామచంద్రపురం, రేగడి చిలకమర్రి ఉపమండలాలు

దేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం. కావున హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ 1925లో ప్రారంభించబడి ఈ 100 సంవత్సరాల ప్రయాణంలో అనేక ఎత్తుపల్లాలను చూసింది. నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురౌతున్న అనేక సవాళ్ళను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరం.

హిందూ సమాజం పట్ల గౌరవభావం, ఏకత్వతా భావన, స్వధర్మం పట్ల అంకితభావం, సేవాగుణం వంటి వాటిని వికసింపచేసేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో మనం కుటుంబ సమేతంగా పాల్గొనాలని సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

స్థలం :- శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణము, కొందుర్గు
తేదీ :- 27/04/2026 సోమవారం సమయం: సాయంత్రం 6:00 గంటలకు

ముఖ్య అతిథి :-
గౌ॥ శ్రీశ్రీశ్రీ పూజనీయులు అష్ట తీర్థ స్వామి వారు
శ్రీశ్రీశ్రీ మంగళా శక్తీ పీఠము, సిరిపురం, వికారాబాద్ జిల్లా.
ముఖ్య వక్త :- శ్రీ పతకమూరి శ్రీనివాస్ గారు
తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి, సరస్వతి విద్యాపీఠము సంఘ ప్రచారకులు
మహిళా వక్త :- శ్రీమతి దేవికా రెడ్డి గారు
ప్రముఖ జాతీయవాద జర్నలిస్టు

ఆహ్వానించువారు :-
హిందూ సమ్మేళన సమితి, అధ్యక్షులు మరియు కార్యదర్శులు,
కొందుర్గు, రామచంద్రపురం, రేగడి చిలకమర్రి ఉపమండలాలోని గ్రామాలు
హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.
గడప లోపల కులం - గడప దాటితే హిందూవులం, ప్రియబంధువులం

ఆశీర్వచనం అందించనున్నారు. ముఖ్య వక్తగా తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి, సరస్వతి విద్యాపీఠం సంఘ ప్రచారకులు శ్రీ పతకమూరి శ్రీనివాస్ గారు పాల్గొని హిందూ సమాజ ఐక్యతపై ప్రసంగించనున్నారు. మహిళా వక్తగా ప్రముఖ జాతీయవాద జర్నలిస్టు శ్రీమతి దేవికా రెడ్డి గారు హాజరై మహిళల పాత్రపై తన అభిప్రాయాలను తెలియజే యనున్నారు.కొందుర్గు, రామచంద్రపురం, రేగడి చిలకమర్రి ఉపమండలాల పరిధిలోని గ్రామాల అధ్యక్షులు, మరియు హిందూ సమ్మే ళన సమితి సభ్యులు ఈ కార్యక్రమ ఏర్పాట్లను వేగవంతం చేసు_న్నారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా విస్తృత ప్రచారం చేపట్టా రు. హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా హాజరై, ఈ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు మనవి చేశా రు. ముందుకు సాగి దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో కొత్త అధ్యాయం

## -- రైతుల పాలిట కాంగ్రెస్ భరోసా!-- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ - కాల్వ శ్రీరాంపూర్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్23(ప్రజాదర్బార్):మండలంలోని మడిపెల్లి కాలిని,పెగడపల్లి,గంగారం,పందిల్ల, లక్మిపూర్,ఆరేపల్లి,ఇప్పలపల్లి, తారుపల్లి,మీర్జంపేట,మరియు కాల్వ శ్రీరాంపూర్,గ్రామాల్లో గురువారం సింగిల్ విండో సొసైటీ,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడంతో పాటు మద్దతు ధరకు రైతుల ధాన్యమును కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాల్వ శ్రీరాంపూర్ మండల రైతులు వేసవిలో సాగునీరు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారాని అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఈ నియోజకవర్గంలో కాల్వశ్రీరాంపూర్ మండల రైతులకు సాగునీటికి ఇబ్బందులు లేవన్నారు.రైతుల పంటల విషయంలో గాని,వరి ధాన్యం కటింగ్ విషయంలో గాని,రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాను అన్నారు.ప్రస్తుతం తాను ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు వరి ధాన్యం కటింగ్ లేకుండా మిల్లులకు ధాన్యం అందించడం జరుగుతుంది అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తొమ్మిది రోజులలోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా ఎకరాకు 6000 చొప్పున రైతులకు ఇవ్వడం జరిగింది అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పు చేసిన అప్పులకు అసలు,వడ్డీ కడుతూ రైతులకు రైతు బోనస్,రైతు భరోసా,రైతు రుణమాఫీ తో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అన్నారు.ప్రస్తుతం రైతులకు సాగునీరు ఇబ్బందులు లేకుండా ఎకరంకు 40 బస్తాల నుంచి 60 బస్తాల పంట పండిస్తున్నారు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని కెసిఆర్ మాటలన్నీ అబద్ధాల మూటలే అన్నారు.ప్రభుత్వమునకు సూచన



చేయవలసిన కెసిఆర్ అభండాలు వేస్తే ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 25 లక్షల 42 వేల రైతులకు 20 వేల కోట్ల పైన రైతు రుణమాఫీ చేసింది అన్నారు.గత బిఆర్ఎస్ పరిపాలనలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలో సాగునీరు అందక పంటలు ఎండి పశువులు మేసే పరిస్థితి ఉండేదని,ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో ఈ రెండు సంవత్సరాల మూడు మాసాలలో తాను ఎమ్మెల్యేగా రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సాగునీరు పుష్కలంగా అందిస్తున్నాను అన్నారు.ప్రస్తుతం పంటలు బాగా పండి ఇక సాగునీరు మాకద్దు అంటూ రైతులే స్వయంగా చెప్పడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉండి వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య,మార్కెట్ చెర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,సర్పంచ్ బంగారి రమేష్,మాజీ సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు,శ్రీరాంపూర్ సొసైటీ సిఈఓ కోలేటి శ్రీనివాస్,పలు గ్రామాల సర్పంచ్లు,మార్కెట్ డైరెక్టర్లు,ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్య రానివ్వకుండా చూడండి

## మున్సిపల్ అధికారులకు ఇబ్రహీంపట్నం చైర్మన్ సుదర్శన్ రెడ్డి సూచన

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23: ప్రస్తుత వేసవిలో ఏండల తీవ్రత నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 20, 24వార్డులో చైర్మన్, మున్సిపాల్ కమిషనర్ సుదర్శన్ తో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో నీటి సమస్య రావద్దని, బోర్ల రిపేర్లు, ట్యాంకర్ల ద్వారా సరఫరా, పైపులైన్ పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సమస్య ఉన్న ప్రాంతాలలో ముందస్తు ప్రణాళికతో నీటిని అందించాలని సూచించారు. నీటి సమస్య ఉన్న వార్డులలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని వార్డులలో అండర్ డ్రాయినేజ్, వీధి లైట్ల సమస్యలను



తక్షణమే తీర్చలని, ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా నీటి సమస్య ఉత్పన్నమైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ మంద జయ మహేష్, 24వ వార్డు కౌన్సిలర్ గూడురు గిరి, 12వ వార్డు కౌన్సిలర్ త్రిలోక్ కుమార్, అధికారులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గంగను భూమికి తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన త్యాగం.సేవాభావానికి నిత్యస్ఫూర్తి,

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 23, భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్టలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి సంరక్షణకై గంగను భూవిపైకి తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన త్యాగం సేవాభావానికి నిత్యస్ఫూర్తి అని, భగీరధుడి సంకల్పం మన పనిలో అసాధ్యం కానిది ఏది లేదనే విషయాన్ని తెలియజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు సుదర్శన్ సాగర్, వైస్ చైర్మన్ రాములు సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్ భీమయ్య సాగర్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కొండయ్య సాగర్,



రామకృష్ణ సాగర్, బాబు గౌడ్, పాపులు గౌడ్, విటల్, దాసు, మల్లేష్ గౌడ్, శశిధర్ ముదిరాజ్, ప్రభాకర్, మెట్ల శీను, గోపాల్, మహేందర్, నాని, ముంతాజ్, అంజి, భూపతి రెడ్డి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల పాత్ర ముఖ్యం జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి మండలంలోని పాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోగురువారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్నికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల బాధ్యతలపై కలెక్టర్ అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత ముఖ్యమో, తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే కీలకమని, విద్యార్థులు పాఠశాలలో నేర్చుకునే విద్యతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రుల ప్రోత్సాహం, పర్యవేక్షణ ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కుటుంబం మరియు పాఠశాల మధ్య సమన్వయం అవసరమని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక డిజిటల్ విద్యా వనరుల ఏర్పాటు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యా నాణ్యతను మెరుగుపరచడానికి కృషి జరుగుతోందని వివరించారు. జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెంపు, మధ్యలో చదువు మానేసే వారి సంఖ్య తగ్గింపు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై మరింత శ్రద్ధ వహించాలని, వారిని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, ఇంటి వద్ద చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా పిల్లల అభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను ఉపాధ్యాయులతో చర్చించి వెంటనే పరిష్కారం కనుగొనాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజన పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ పథకాలు విద్యార్థుల చదువుకు ప్రోత్సాహకరంగా నిలుస్తున్నాయని తెలిపారు. పాఠశాలలో ఇటీవల గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సూచనలు చేశారు. సంక్షేమ వారోత్సవాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి



వనపర్తి 23 ఏప్రిల్ ( ప్రజా దర్బార్ )ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి పేర్కొన్నారు. హొగురువారం జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ పర్యవేక్షణ కమీటీ దిశా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దిశా కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, కో చైర్మన్ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ హాజరయ్యారు. వీరితోపాటు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఉన్నారు.ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల వారీగా సమీక్షించిన ఎంపీ, అధికారులు తమ పరిధిలోని పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని విద్యా, వైద్య, రహదారులు భవనాలు, సంక్షేమ శాఖలు, పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పీఎం సూర్య ఘర్ అనే పథకానికి సంబంధించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏమైనా పెండింగ్ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. అన్ని సంక్షేమ శాఖల వసతి గృహాల్లో ఖాళీ సీట్లు ఉంటే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ. 13 కోట్లతో మొత్తం 199 సీసీ రోడ్లు మంజూరు కాగా వాటిల్లో ఇంకా 25 సిసి రోడ్ల నిర్మాణం పెండింగ్లో ఉందని వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. గ్రామపంచాయతీ భవనాలకు సంబంధించి మొత్తం 268 గ్రామపంచాయతీలకు గాను 158 గ్రామపంచాయతీలకు ఇప్పటికే భవనాలు ఉన్నాయని, మిగతా వాటిలో కొన్ని పురోగతిలో ఉన్నాయని, ఇంకా 29 గ్రామపంచాయతీలకు భవనాలు లేవని వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు ఎల్పిజి గ్యాస్ పొందడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పౌర సరఫరాల అధికారికి ఎంపీ సూచించారు. బ్యాంకర్లు ప్రజలకు ఉపాధి కల్పించే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ఎమ్ ఎస్ ఎం ఈ లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి బ్యాంకు పరిధిలో ఎన్ఎస్ఎంఈ, ముద్ర, పీఎం విశ్వకర్మ పథకాల పరంగా లబ్ధిదారులకు వేగంగా రుణాలను మంజూరు చేసి ఉపాధికి సహకరించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి శాంక్షన్ అయ్యి బ్యాంకుల దగ్గర పెండింగ్ ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని తెలియజేశారు. ఇకపోతే బ్యాంకర్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సమాజానికి తమ వంతు సహకారాన్ని సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిటీ స్కాన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను కూడా వారు సామాజిక బాధ్యతగా నిర్మించడం జరిగిందని తెలిపారు. తదుపరి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు 500 సైకిల్లు అందజేయడం జరుగుతుందని అందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఇదేవిధంగా జిల్లాలో ఉన్న అందరూ బ్యాంకర్లు సమాజానికి తమ వంతు కృషిగా సామాజిక బాధ్యత కింద సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏ ఒక్క గ్రామంలోనూ గ్రామ పంచాయతీ భవనం లేకుండా ఉండొద్దని ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి ఏ ప్రదేశంలో భూమి ఏ పంటకు అనుకూలంగా ఉందో పరీక్షించి ఆ దిశగా రైతులు పంటలు వేసుకునేలా అవగాహనకల్పించాలన్నారు. అదేవిధంగా రైతులకు పిఎం కిసాన్ సమాన్ నిధి పథకాన్ని లబ్ధిని చేకూర్చాలని ఆదేశించారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు పథకాల లబ్ధిని చేకూర్చాలని సూచించారు. అధికారులు ప్రభుత్వం నుంచి ఏవైనా నిధులు రావాల్సి ఉండి పెండింగ్లో ఉంటే కలెక్టర్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా తాము ఆ నిధులను విడుదల చేపించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మిక శాఖకు సంబంధించి శ్రమ యోగి మాంధన్ యోజన అనే పథకాన్ని విస్తృతంగా ప్రమోట్ చేయాలని ఆదేశించారు. కార్మికులు కొంత నెలవారి మొత్తాన్ని చెల్లించడం ద్వారా విశ్రాంత దశలో లబ్ధి పొందెందుకు అవకాశం ఉంటుందని, కాబట్టి ఈ పథకం గురించి కార్మికులకు బాగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ పరిధిలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకానికి సంబంధించి యువతలో అవగాహన కల్పించి, వారు ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎం శ్రీ లో భాగంగా మంజూరు అయిన 21 పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న వాటిని కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించి ప్రజా ప్రతినిధులకు అందరికీ సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వనపర్తి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న రోడ్ల పనులను వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.



ఆదేశించారు. తద్వారా ప్రజలు దానిని వినియోగించు కోవడం ద్వారా విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోగలరని తెలిపారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో జీవాలకు సకాలంలో టీకాలు వేసి రైతులకు సహకరించాలని సూచించారు. హౌసింగ్ శాఖకు సంబంధించి జిల్లాలు మొత్తం 6,203 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో కేవలం 4864 ఇండ్లు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని, మిగతా 1340 ఇండ్లను వేగంగా గ్రౌండింగ్ చేసి నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ఇండ్లు మంజూరు అయిన తర్వాత కూడా లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభించు కోకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక కారణాలవల్ల ఇండ్ల నిర్మాణం చేసుకోలేని వారు ఉంటే వారికి స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించాలని సూచించారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన వారై ఉంటేనే వారికే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని కాబట్టి వారందరూ ఇల్లు కట్టుకునే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి విద్యార్థులకు స్కాలర్షిప్లు పెండింగ్ లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని

ఇందుకోసం కావాల్సిన అటవీశాఖ అనుమతులు వేగంగా జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణం, పెబ్బేర్లో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ ధనలక్ష్మి, ఇత్తర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## నాగులవంచ హాస్టల్లో సంక్షేమ వారోత్సవాలు

ప్రజాదర్బార్ చింతకాని ఏప్రిల్ 23...(ప్రతినిధి): షెడ్యూల్డ్ కులాల స మీకృత బాలుర వసతి గృహం నాగులవంచలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారోత్స వాలు వసతి గృహ సంక్షేమాధికారి కొత్త వెంకటేశ్వరరావు వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అధికారులు మరియు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వసతి గృహంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించినాము అదేవిధంగా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల అనర్థాలు అనే అంశంపై వ్యాసరచన పోటీ వక్తృత్వం, క్విజ్, చిత్రలేఖనం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈరోజు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి వారి సమక్షంలో విద్యార్థులకు ప్రైజులు, ప్రశంసా పాత్రలు అందించడమైనది. అదేవిధంగా విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులు, పెద్దలపట్ల గౌరవం పెంపొందించుటకు అధికారుల ఆదేశాల మేరకు తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమం నిర్వహించడం మైనది ఈ సమావేశంలో వసతి గృహంలో ఆల్రౌండర్ గా నిలిచిన విద్యార్థి చిరంజీవి జి శేఖర్, ఎనిమిదవ తరగతి తల్లిదండ్రుల సమక్షంలో శాలువాతో సన్మానించనైనది

## గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




దౌల్తాబాద్ ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పంజ స్వామి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు విశిష్ట వేషధారణలో సర్టిఫికెట్లు అందజేసి గ్రాడ్యుయేషన్ డేను ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంజ స్వామి మాట్లాడుతూ, కార్పొరేట్ పాఠశాలలను తలపించేలా ఈ వేడుకను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత సంవత్సరాల మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గాజులపల్లి పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో విశిష్ట ప్రతిభ కనబరుస్తూ 13 మంది విద్యార్థులు మంచి మార్కులతో సీట్లు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందాన్ని ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు తల్లిదండ్రుల సహకారం అమూల్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో పాటు, అన్ని ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే విధంగా శిక్షణ అందజేస్తామని ఉపాధ్యాయులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్,ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు,ఉపాధ్యాయులు నవీన్ రెడ్డి, నర్సింలు,రజిత, జ్యోతిర్మయి, రోజా, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

### -పట్టుదల,త్యాగానికి ప్రతీక: అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 23: భగీరథ మహర్షి జయంతి సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ భగీరథ మహర్షి పట్టుదల,త్యాగానికి ప్రతీకగా నిలిచారని,గంగా నదిని భూమిపైకి తీసుకువచ్చిన గొప్ప తపస్వి అని కొనియాడారు.అనంతరం అధికారులు,కుల సంఘాల ప్రతినిధులు ఆయన చిత్రపటానికి అంజలి ఘటించారు.కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సాహితి,ఫుడ్ సేఫ్టీ



అధికారి స్వాతి,కుల సంఘాల నాయకులు,ఇతరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తివేసేందుకు

# కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర..?

### - అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి ఏబీవీపీ నాయకుల నిరసన..!!

హుస్నాబాద్ ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్) అఖిల భారత విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హాస్టల్ కన్వీనర్ చెన్నూరి రాకేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ఎత్తివేసిందుకు కుట్ర జరుగుతుందని ఆయన అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్పై విద్యాసంస్థలు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఈ పథకాన్ని అమలుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని పదేపదే అడిగినప్పటికీ కౌంటర్ దాఖలు చేయలేని కారణంగా ప్రవేట్ కళాశాలలో విద్యార్థుల దగ్గర్నుంచీ ఫీజులు వసూలు చేసుకోవచ్చని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇది ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా ఇలాంటి నిర్ణయానికి కారణమని ఆయన అన్నారు. లక్షలాది మంది పేద విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మా, లా ,మెడిసిన్ లాంటి కోర్సులు చదివి దేశ విదేశాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నరంటె దానికి కారణం ఫీజు రియంబర్స్మెంట్ పథకం అని ప్రతి ఏటా 14 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకంపై ఆధారపడి చదువుకుంటున్నారని ఆయా కోర్సుల్లో ప్రభుత్వ హామీ మేరకే ఫీజు రియంబర్స్మెంట్ వస్తుందని అడ్మిషన్ పొందుతారు కానీ ఇప్పుడు ప్రభుత్వ తీరుతో విద్యార్థి లోకం



అయోమయ పరిస్థితిలో పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడానికి కృషిచేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో వారం రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అంజి కార్యక ర్తలు అభిరామ్ రాకేష్ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమావేశాలతో విద్యార్థుల ప్రగతి సాధ్యం

### - భువనగిరిలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచన



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 23: భువనగిరిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి,ప్రవర్తన,హాజరు,ప్రతిభ వంటి అంశాలను సమగ్రంగా చర్చించవచ్చని అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల బలాలు,బలహీనతలను గుర్తించి మెరుగుపరచేందుకు సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడటం ద్వారా పిల్లల అభ్యాస సమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చన్నారు.ఉపాధ్యాయులు తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకుని బోధన విధానాల్లో మార్పులు చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించి,విద్యార్థులకు ప్రగతి నివేదికలు అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,అధికారులు పాల్గొన్నారు.

## అదనపు సీనియర్ సివిల్ జడ్జ్‌కు ఘన వీడ్కోలు

### -భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 23: హుజుర్‌నగర్‌కు బదిలీపై వెళ్తున్న అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్యాంసుందర్ కు భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నిసంగి విద్యాసాగర్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏజయరాజు,అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఉషశ్రీ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి హాజరయ్యారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్యాంసుందర్ సేవలను పలువురు ప్రశంసిస్తూ,ఆయన భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన




కార్యదర్శి మేడబోయిన యాదగిరి తో పాటు సీనియర్ న్యాయవాదులు ఎస్ శ్రీకాంత్,పి.లింగారెడ్డి,జి బాబురావు,బొమ్మ వెంకటేష్,హరినాథ్,పాశం శ్రీధర్,నాయకం రమేష్,పడాల శ్రీనివాస్,జూనియర్ మరియు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## గుండాలలో చలివేంద్రం ప్రారంభం

### -బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

గుండాల, ప్రజాదర్బార్ ఏప్రిల్ 23: గుండాల మండల కేంద్రంలో మండుటెండలను దృష్టిలో ఉంచుకుని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.స్థానిక ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసరపు యాదగిరి గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు నిర్వహించారు.మండల కేంద్రానికి రోజూ వచ్చే ప్రజల దాహాన్ని తీర్చే లక్ష్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచులు దేవనబోయిన ఐలయ్య, తాండ్ర నారాయణస్వామి,చిందం ప్రకాష్,మచ్చ నాగిరెడ్డి,జిల్లా నాయకుడు ఏలూరి రాంరెడ్డి,ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక



# అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం

ఆర్మూర్,ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్): సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి సవాలక్ష ప్రశ్నలు వేసే అధికారులు,ప్రభుత్వ భూమిని ఆక్రమించి అనుమతి లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్న గ్రామపంచాయతీ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. వివరాల్లోకి వెళ్తే.. ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో ఫతేపూర్ గ్రామానికి వెళ్లే మార్గంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి పెద్ద ఇంటి నిర్మాణం జరిగింది.సుమారు 20 నుండి 30 ఫీట్ల వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా భవన నిర్మాణదారుడు నిర్మాణం చేపట్టాడు. అక్రమ నిర్మాణ భవనానికి ఎలాంటి అనుమతులు లేకపోవడం, ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం జరిగింది.ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం జరిగిన గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్వాకం వల్లే నిర్మాణం జరిగినట్టు ఆ గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ అలాంటి నిబంధనలేవి పిప్రి పంచాయతీ కార్యదర్శి వద్ద



పనిచేయడం లేదు.మండల స్థాయి,జిల్లా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణం పై విచారణ జరిపి సంబంధిత పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జైనూర్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-రైతులకు మద్దతు ధర హామీ**

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 23: రైతులకు న్యాయమైన ధర అందించాలనే లక్ష్యంతో జైనూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు, మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కొడప ప్రకాష్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పండించిన మొక్కజొన్నను మధ్యవర్తులకు తక్కువ ధరకు అమ్ముకుండా నేరుగా మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రభుత్వ మద్దతుతో క్వింటాల్‌కు రూ. 2,400 చెల్లించబడుతుందని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు వారికి ఆర్థిక భద్రతను కల్పిస్తాయని,



మార్కెట్‌లో జరుగుతున్న ధరల మార్పుల ప్రభావం నుంచి రక్షణ కల్పిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముఖీద్,డిసిసి కార్యవర్గ సభ్యుడు పేందూర్ ప్రకాష్,జైనూర్ మాజీ వైస్ ఎంపిపి రషీద్,సహకార సీఈఓ సోన్ కాంబ్లే జనార్ధన్, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వైస్ చైర్మన్

పెద్దమందడి ఏప్రిల్ 23( ప్రజా దర్బార్) పెద్దమందడి మండల కేంద్రంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో రబీ సీజన్ వరి కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక సహకార సంఘం వారు సన్నా, దొడ్డు రకం వడ్ల కొనుగోలను స్థానిక రైతులతో ధాన్యాన్ని సేకరించి కొనుగోలు కేంద్రాలను గురువారం నాడు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి, సర్పంచ్ మంజుల ప్రారంభించారు రైతులు నాణ్యమైన వడ్ల ను ఏ గ్రేడ్ ధర 2389, కామన్ గ్రేడ్2369 ఇవ్వటానికి ధరలు నిర్ణయించారు. ఈ సందర్భంగా వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి రైతుల గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులకు తొందరగా డబ్బులు చెల్లించడం మరియు వారికి సంబంధించిన బోనస్ కూడా వెంటనే వేయడం జరుగుతుందని తెలిపారు. వారు రైతులకు పలు సూచనలు చేస్తూ రైతులు తూర్పు పట్టుకొని తాలు మట్టి పెడ్డలు లేని ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ శాతం17 నుండి 14% లోపు ఉండాలని కోరారు. రైతులు వాడకంలో



ఉన్న పాస్ బుక్ జిరాక్స్, పట్టాదారు, ఆధార్ ఏఈఓ ధీకరణ పత్రం అందజేయాలని తెలిపారు. ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అకాల వర్షాలతో రైతులకు నష్టం జరిగిన ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి, ఉండాలి మహిళా సంఘాల సభ్యులు, కొమ్ము వెంకటస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిక్కన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టి యు నూతన ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి ఎన్నిక

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన టీచర్స్ యూనియన్ ఎస్ టి యు ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సదానందం గౌడ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ లు నూతన ప్రధాన కార్యదర్శిగా ఎస్ మధుసూదన్ రెడ్డిని ఎన్నిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు తెలిపారు. 25 సంవత్సరాల నుంచి సంఘంలో క్రియాశీలకంగా ఉంటూ జెడ్ పి హెచ్ ఎస్ కుమ్మెర పాఠశాలలో గణితఉపాధ్యాయులుగా పనిచేస్తూ నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులుగా ఉన్నారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా వారు ఎన్నికవ్వడం పట్ల మండల అధ్యక్షులు బాలస్వామి, రాష్ట్ర బాధ్యులు రమేష్, రవి శేఖర్, సతీష్, అనిల్ కుమార్, ప్రభాకర్, రఘురాం రెడ్డి నాయకులు సుదర్శన్, హనుమంత రెడ్డి, మురళి, కర్ణాకర్, జమీల్ అహ్మద్, విశ్వేశ్వర్ రెడ్డి,శేఖర్, నర్సింహ్మా, నారాయణ నంద కిషోర్ యాదవ్, అరవింద్, జంగయ్య, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్ అభినందనలు తెలిపారు.



# పౌష్టికాహారంతోనే ఆరోగ్య జీవనం...

**-జంగాంలో పోషణ పక్షం ముగింపు**

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్: ఏప్రిల్ 23: పౌష్టికాహారం అలవాటు చేసుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలమని జైసీబీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జంగాం క్లస్టర్ సూపర్వైజర్ సంధ్యారాణి తెలిపారు. జంగాం అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్షం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పేందూర్ అనసూయ అర్జున్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలని సూచించారు.

ఈ సందర్భంగా సూపర్వైజర్ సంధ్యారాణి మహిళల కు పోషకాహార ప్రాముఖ్యత, ఆరోగ్య జాగ్రత్తలు, పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా




చిన్నారులకు 'గ్రాడ్యుయేషన్ డే' నిర్వహించి ప్రీ-స్కూల్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల కోసం పోరాడిన నాయకుడు ఆత్రం భీమ్ రావ్ ఇకలేరు

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ ఏప్రిల్ 23: జైనూర్ మండలం జంగాం గ్రామానికి చెందిన, ఉట్నూర్ ఐటిడిఏ పాలక మండలి మాజీ డైరెక్టర్ ఆత్రం భీమ్ రావ్ (95) అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. కొలం ఆదివాసి సమాజానికి చెందిన భీమ్ రావ్ తన జీవితాన్ని పూర్తిగా సమాజ సేవకు అంకితం చేశారు.

ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి, గ్రామీణ సమస్యల పరిష్కారం,ఆదివాసుల హక్కుల పరిరక్షణలో ఆయన విశేష కృషి చేశారు. ఆశ పెల్లి పంచాయతి పరిసర ఇంచార్జిగా, నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని స్థానిక నాయకులు కొనియాడారు. సాదాసీదా జీవన విధానంతో,నిబద్ధతతో ప్రజల మనసుల్లో నిలిచిన భీమ్ రావు మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటుగా మారింది. ఆయన అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆయన అల్లుడు సీడం రాజు తెలిపారు.భీమ్ రావు మృతి పట్ల వివిధ ఆదివాసి సంఘాల నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో పదోవ తరగతి మూల్యాంకనం పూర్తి డీఈఓ ఏ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా దర్బార్): నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ ఏ. రమేష్ కుమార్ తెలిపారు. విద్యాశాఖఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సమాధాన పత్రాల పరిశీలనను సకాలంలో పూర్తి చేసినట్లు డిఇఓ వెల్లడించారు. మూల్యాంకన ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

డీఈఓ మాట్లాడుతూ, ప్రతి సమాధాన పత్రాన్ని నిబంధనలకు అనుగుణంగా జాగ్రత్తగా పరిశీలించడంతో పాటు మార్కుల నమోదు ప్రక్రియను కూడా సమాంతరంగా నిర్వహించినట్లు తెలిపారు. తద్వారా ఫలితాల తయారీకి అవసరమైన ప్రాథమిక పనులు వేగంగా పూర్తయ్యాయని చెప్పారు.

మే మొదటి వారంలో పదో తరగతి ఫలితాల విడుదలకు రాష్ట్ర స్థాయి లో ఏర్పాట్లు జరుగనున్నాయి. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ మూల్యాంకన ప్రక్రియలో నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లాల ఉపాధ్యాయులు పాల్గొని, నిర్దేశిత సమయానికి పని పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారని, విద్యార్థులభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అత్యంత జాగ్రత్తగా మూల్యాంకనం నిర్వహించినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**

బాల్కొండ ఏప్రిల్ 23: ప్రజాదర్బార్ ప్రతినిధి: బాల్కొండ నియోజవర్గం లోని కమ్మర్పల్లి మరియు వేల్పూర్ మండలంలోని కోన సముందర్, లక్కోరా మరియు నర్సాపూర్ గ్రామలలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యంగా ప్రతి నిరుపేదకు ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణానికి సహకరిస్తామని చెప్పినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాట నిలబెట్టుకుంటూ ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి 119 నియోజవర్గంలో ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున నూతనంగా ఇల్లు నిర్మాణానికి సహకరించి బాల్కొండ నియోజకవర్గంలో కూడా 3500 పనులు ప్రారంభించి పూర్తయిన ఇండ్లకు గృహప్రవేశానికి రావడం చాలా సంతోషంగా భావిస్తున్నాం అని ,ఎందుకంటే గతంలో పదియేలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉండడానికి ఇల్లు లేని సందర్భంలో అక్కడక్కడ కొన్ని ఇల్లు తప్ప ఎక్కడ నిర్మించలేరు కానీ ఈరోజు ప్రతి ఒక్కరికి వారి కలని నిజం చేస్తూ ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తూ ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నందుకు ఈ నియోజవర్గంలో ఇల్లు నిర్మించుకున్నటువంటి లబ్ధిదారుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ,ఇల్లు నిర్మించుకోవాలంటే ఇంట్లో పెద్ద అన్నగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నందుకు లబ్ధిదారుల మాటల్లో ఆనందాన్ని చూస్తున్నాం కాబట్టి కచ్చితంగా ఈ ప్రభుత్వం పేదల పక్షానపని చేస్తది త్వరలోనే మళ్లీ ప్రతి నియోజకవర్గంలో 3500 కేటాయించి మరొక 3500 కుటుంబాలకు అవకాశాన్ని కల్పిస్తున్నాం అందుకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మహేష్ కుమార్ గౌడ్ కి సుదర్శన్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెపు నరసన్న ఏఎంసీ చైర్మన్ సంకట రవి, మండల ప్రెసిడెంట్, వేల్పూర్ మండల ప్రెసిడెంట్ నర్సారెడ్డి,లక్కోరా సర్పంచ్ దాసరి అపర్ణ రాజేశ్వర్, ఉప సర్పంచ్ ఆత్మరం, బస్సాపురం లత శేఖర్, సర్పంచ్ నర్సాపూర్, కుకునూరు గ్రామ సర్పంచ్ భూమారెడ్డి, పడగల గ్రామ సర్పంచ్ రాజు, రాజకుమార్ ఉప సర్పంచ్ నర్సాపూర్, గణేష్ సంజీవ్ లింబాద్రి రమేష్ గౌడ్ సర్పంచ్ రాములు అనిల్ ఉప సర్పంచ్, చిన్నోల్లారెడ్డి కొనపూర్ సర్పంచ్ సామ మహేందర్ విలేజ్ ప్రెసిడెంట్, ఆర్మూర్ మోహన్ చిన్న హనుమాన్లు పోచంపల్లి రమేష్ వేల్పూర్ రమణ గౌరాయి నరేందర్ బట్టల హేమంతు యూత్ కాంగ్రెస్,బాలేరవ్ శంకర్ ఉప సర్పంచ్ కొనసాముందర్ ,అబ్దుల్ రఫీ, పడిగేలా ప్రవీణ్,బట్టల సతీష్, నిరాజ్,పాలెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు



**కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీల దుష్ప్రచారాన్ని తిప్పికొడతం**

**బాల్కొండ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నాయకులు**

నిజామాబాద్ ఏప్రిల్ 23 ప్రజాదర్బార్ ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు హరీష్ రావు పై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గట్టి చెంపపెట్టులాంటిదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.వేల్పూర్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో నాగంపేట్ శేఖర్ రెడ్డి మాజీ డీసీసీబీ డైరెక్టర్, రాజా పూర్ణనందం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. గత రెండున్నర సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను ఈ తీర్పు పూర్తిగా ఖండించిందన్నారు. ఈ తీర్పుతో తెలంగాణ ప్రజలకు, రైతులకు అసలు నిజం తెలిసిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు మొత్తం అయినా ఖర్చు సుమారు రూ. 94 వేల కోట్లు అయితే, లక్ష కోట్ల అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేయడం కాంగ్రెస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే ఒక్క మెడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు అని అందులో 21 పంపు హౌజ్ లు, 15 సబ్ స్టేషన్ లు, రూజర్వాయర్లు, వందల కి. మీ సొరంగాలు, వేల కి. మీ కేనాల్స్, పిల్లకాలువలు, విజయవంతంగా నిర్మించారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగానే ఎస్ ఆర్ ఎస్ పి పునరుజీవం కాళేశ్వరం రివర్స్ పంపింగ్ ప్రాజెక్ట్ నిర్మించారాని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్లనే ఇటీవల జనవరి, ఫిబ్రవరి నెలల్లో కాకతీయ కాలువ, వరద కాలువల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయిన సందర్భంలో బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల ప్రాంతాల్లో పంటలు ఎండిపోకుండా

కాపాడగలిగామని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చొరవతో రివర్స్ పంపింగ్ ద్వారా రైతులకు నీరు అందించగలిగామని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగమైన రివర్స్ పంపింగ్ లేకుంటే వరద కాలువకు నీళ్లు ఎక్కడ నుండి వచ్చేవో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పగలిగుతారా అని ప్రశ్నించారు. కేవలం కేసీఆర్ ని బద్నాం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగం చేస్తోందని విమర్శించారు. మేడిగడ్డ వద్ద 84 పిల్లర్లలో కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినప్పటికీ, వాటిని మరమ్మతు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్, బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నాయని విమర్శించారు. ఘోష్ కమిషన్ నివేదికను కోర్టు తిరస్కరించడంతో, కేసీఆర్ కి, బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైందని తెలిపారు. ఈ తీర్పును తెలంగాణరైతాంగ విజయంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను మానుకుని, కాళేశ్వరం ప్రాజెక్టునుత్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురా వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లెడ ఏలీయా, రేగుల్లా రాములు, సత్యం,దయాకర్, రవి,సుంకరి రాములు,మోహన్ దాస్ ,అశోక్, పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

**– భగీరథుని కృషి స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



కామారెడ్డి, 23 ఏప్రిల్, ( ప్రజాదర్బార్ ప్రతినిధి ):కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురు వారం మహర్షి భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహర్షి భగీరథుడు తన పట్టుదల, అకుంఠిత దీక్షతో గంగానదిని భువికి తెచ్చి లోక కల్యాణం చేశారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆయన కృషి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. భగీరథుని వలె మనమందరం సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేయాలి. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది భగీరథుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. జల సంరక్షణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ విషయాల్లో భగీరథుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సగర పుత్రులకు ముక్తిని కలిగించడం కోసం తరతరాలుగా చేసిన తపస్సు ను కొనసాగించి విజయం సాధించిన భగీరథుని సంకల్పం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, చాజుదీ మధు మోహన్ . జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి చక్రధర్ , పవన్, సునీత, అశ్వక్, జీవన్, శాంతయ్య తదితరులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె శాంతియుతంగా నిర్వహించాలి...

**– ప్రజా అశాంతికి కారణమైతే కఠిన చర్యలు తప్పవు**

**-- జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్**

కామారెడ్డి 23 ఏప్రిల్ ( ప్రజాదర్బార్ ప్రతినిధి ) :కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికు ల సమ్మె నేపథ్యంలో చట్టం మరియు శాంతిభద్ర తల పరిరక్షణ పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యమని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు తెలిపారు. సమ్మె అనేది ప్రజాస్వామ్య హక్కు అయినప్పటికీ, అది పూర్తిగా శాంతియుత వాతావ రణంలోనే నిర్వహించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల రోజువారీ జీవనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా ఎస్పీ ముఖ్య సూచనలు:..సమ్మె కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలు వినియోగించే ప్రజలు ఇబ్బందులు పడకుండా రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టబడింది. ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా లేదా ఆర్టీసీ సిబ్బంది తిరిగి డ్యూటీలో చేరినా వారికి పూర్తి స్థాయి పోలీస్ రక్షణ కల్పించబడుతుంది. అదెవిధముగ విధులకు హజరు అయ్యే వవారిని రాకుండా భయభ్రాంతులకు గురిచేసిన వారిపై 100% చట్టపరమైన కేసులు నమోదు చేయబ డుతాయి. బస్సుల రాకపోకలు జరిగే ప్రాంతాలు, డిపోలు, ముఖ్య కూడళ్లు మరియు బస్టాండ్ పరిసరాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర పోలీస్ పర్యవేక్షణ ఏర్పాటు చేయబడింది. ఎవరై నా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, ప్రభు త్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా కఠిన చట్టపర మైన చర్యలు తీసుకోవడమె కాకుండ వారిపై శాఖ పరమైన చర్యల గురించి రిపోర్టులు పంపబడు ను.



ఈరోజు కామారెడ్డి బస్టాండ్ యందు నిలిచి ఉన్న బస్సు టైరు నుండి గాలి తీసివేసి ప్రభుత్వ ఆస్తికి నష్టపరిచి ప్రజా రవాణాకు భంగం కలిగించినారు. ఇట్టి సంఘటనలో పాల్గొన్న వారిపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం మరియు పోలీసు విధులను ఆటంకపరిచిన నేరాల కింద ఇప్పటికే కేసులు నమోదు చేయబడినవి. శాఖ పరమైన చర్యల గురించి రిపోర్టులు పంపబడును. ఇకపై కూడా ఎవరైనా అశాంతియుత పద్ధతులలో నిరసనలు తెలియజేస్తే వారిపై కచ్చితంగా కేసులు నమోదు చేయబడతాయి. కామారెడ్డి జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా శాంతియుత వాతావరణం కాపాడుట కొరకు ముమ్మర పెట్రోలింగ్, పోలీస్ పికెట్స్ మరియు పెట్రోలింగ్, జజుఎ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు, ఉద్యోగులు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

# గోపా నూతన కమిటీ ఏర్పాటుకు కృషి కామారెడ్డి




కామారెడ్డి, 23 ఏప్రిల్,( ప్రజాదర్బార్ ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా " గోపా " సమావేశానికి పెద్ద మొత్తంలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ సభ్యులు 50 మంది హాజరై సభ్యత్వం తీసుకుని తమ వంతుగా వారం రోజుల లోపే మరో 100 నుంచి 150 సభ్యులను, సభ్యులు గా చెర్పించి నూతన కమిటీ ని ఏర్పాటు చేసుదామని తీర్మానం చేసి ప్రతీ ఒక్కరూ సభ్యత్వ నమోదు అప్లికేషన్స్ తీసుకుని త్వరలో మరో మీటింగ్ లో నూతన కమిటీ ఏర్పాటు కోసం సమయం, స్థలం నిర్ణయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ సమావేశా నికి యల్మకంటి మీరయ్య గౌడ్ గోపా రాష్ట్ర ఆర్గనై జింగ్ సెక్రెటరీ హాజరై మాట్లాడుతూ, గోపా ఆవిర్భావం యొక్క ప్రాముఖ్యతను, ఏయే అర్హతలు ఉన్న వారు " గోపా " లో సభ్యులుగా చేరవచ్చునో వివరిం చారు. ఈ సమావేశంలో రంగా వెంకటేశ్వర్ గౌడ్, పల్లె రామచంద్ర గౌడ్, అంకన్న గారి నాగరాజ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ నరేందర్ గౌడ్, రాజబాబు గౌడ్, మహేష్ గౌడ్ నరేందర్ గౌడ్, హరీష్ గౌడ్, స్వామి గౌడ్, నరేష్ గౌడ్, యాదాగౌడ్, రాజా గౌడ్, రమేష్ గౌడ్ లు హాజరు కావడం జరిగినది

# ఉన్నత లక్ష్యంతో చదివితే భవిష్యత్తులో స్థిరపడతారు

**ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్,**



ఆర్మూర్ ఏప్రిల్ 24 (ప్రజాదర్బార్ ): ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు ప్రపంచ పుస్తక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహనను కల్పించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి గొప్ప లక్ష్యంతో చదివిన్నాడే ఉన్నత స్థానంలో స్థిరపడతారన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవకాశాలు మన దగ్గరికి రావని మనమే వెతుక్కుంటూ ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం విద్యతోనే మనం గొప్ప స్థాయికి ఎదుగుతామని, ఈ విషయం అందరూ గుర్తుంచుకోవాలన్నారు. మీరు కూడా శ్రద్ధగా చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఈ ఆర్ ఫౌండేషన్ సలహాలు, సూచనలకు ఎల్లవేళలా అండదండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కొండ రాంప్రసాద్, సడక్ వినోద్, కొండి రామచందర్, దశరథ్, గుమ్మడి శంకర్, వినోద్, దినేష్, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు,

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుపరచాలి

**– జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ళ నిరంజన్**

**– బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బుర్గపల్లి కృష్ణ యాదవ్**



ఏప్రిల్ 23 ప్రజా దర్బార్ : పెద్దకొత్తపల్లి....కొల్లాపూర్... ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ఆర్టీసీ కార్మికులకు మద్దతు నిచ్చిన జాతీయ బీసీ సంక్షేమ సంఘము బీసీ జాగృతి సేన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన హక్కులు వేతనాలు మరియు ఉద్యోగ భద్రత పరిరక్షణ కోసం చేపట్టిన సమ్మెకు మా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వములో విలీనం చేయాలని ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు ఆర్టీసీ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి వేతనాలు పెంచాలని రిటైర్మెంట్ తర్వాత పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పండుగ సందర్భంలో కూడా కుటుంబ సభ్యులకు దూరంగాఉంటూ ప్రయాణికులకుసేవలందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వారి పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని వారి ఆడపిల్లల వివాహానికి పది లక్షల నగదును అంది వ్వాలనికోరారు, ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేణుక, యువసేన జిల్లా అధ్యక్షులు నేష లక్ష్మయ్య, రైతు సంఘము జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి, గొడుగు రాజ్,, కాళ్ళ చైతన్య, కాళ్ళ నవీన్ తదితరులు తదితరులు పాల్గొన్నారు

# యశోద లో కిడ్నీ మార్పిడికి అత్యాధునిక శస్త్ర చికిత్స.

**-బ్లడ్ గ్రూప్ లు వేరైన కిడ్నీ మార్పిడి సాధ్యం.**

**– యశోద హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ లు డాక్టర్,, రాజశేఖర్ చక్రవర్తి, డాక్టర్,, జస్వంత్ చల్లా.**




ప్రజాదర్బార్, కరీంనగర్ : కిడ్నీ మార్పిడికి అత్యాధునిక శస్త్ర చికిత్స యశోద హాస్పిటల్ లో అందుబాటులో ఉందని, బ్లడ్ గ్రూప్ వేరుగా ఉన్న రోగులకు సైతం కిడ్నీ మార్చవచ్చని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి, డాక్టర్. జశ్వంత్ చల్లా తెలిపారు. కరీంనగర్లోని యశోద బ్రాంచ్ ఆసుపత్రి లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్లోని యశోద హాస్పిటల్స్, హై టెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగంలో అరుదైన రికార్డును నెలకొల్పిందని అన్నారు. ఇప్పటి వరకు 346 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను అత్యంత వి జయవంతంగా నిర్వహించి, ఎంతో మంది బాధితులకు పునర్జన్మ ప్రసాదించామన్నారు. వైద్య నిపుణులు కిడ్నీ మార్పిడిలో తాము సాధించిన విప్లవాత్మక పురోగతిని వివరించారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూపులు కలవడం ప్రధానమైతే యశోద హాస్పిటల్స్ బృందం బ్లడ్ గ్రూప్ వె రుగా ఉన్న రోగులకు విజయవంతంగా కిడ్నీ మార్పిడి నిర్వహించి, వారు ప్రస్తుతం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేయడంలో విజయం సాధించమన్నారు. వయోభారంతో సంబంధం లేకుండా శస్త్ర చికిత్సల విషయంలో వయస్సు ఒక అడ్డంకి కాదని యశోద వైద్యులు నిరూపించారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులలో కూడా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను వి జయవంతంగా పూర్తి చేసి, వారి ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషించామని తెలిపారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ మైలురాయిని చేరుకున్నామని అన్నారు. కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ అనేది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే కానీ, కిడ్నీ మార్పిడి వల్ల రోగుల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగు పడుతుందన్నారు. తమ వైద్యబృందం 346 ట్రాన్స్ ప్లాంట్లు సంఖ్య మాత్రమే కదాని 346 కుటుంబాల్లో వెలుగులు నింపగలిగామన్నారు. యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ యూనిట్, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందంతో కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్ గా ఎదుగుతుందన్నారు.

# ఈ నెల 30న నాగర్ కర్నూలులో ఉచిత కంటి ఆపరేషన్ చికిత్స శిబిరం

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,**



ఏప్రిల్ 23 ప్రజాదర్బార్ పెద్దకొత్తపల్లి.: జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 30న గురువారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9 నుండి 11గంటల వరకు వచ్చిన రోగులకు కంటి పరీక్షలునిర్వహిస్తున్నట్లు తెలిపారు శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు సాధారణ పరీక్షలు నిర్వహించి అందులో అవసరమైన వారికి క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ ని తమవెంట తెచ్చు కోవాలని తెలిపారు ఏమైనా వివరాలకు ఈ మొబైల్ నెంబర్ కు సంప్రదించగలరు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు

# కాళేశ్వరంపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**– పిసి ఘోష్ కమిషనా... పీసీసీ కమిషనా...?**

**– కాలేశ్వరంపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదు**

**– పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు**



పటాన్‌చెరు, ఏప్రిల్ 23, (ప్రజాదర్బార్): కాలేశ్వరం ప్రాజెక్టు పై మాట్లాడడానికి కాంగ్రెస్ పార్టీ కి ఏమాత్రం నైతిక హక్కు లేదని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు కోర్టు తీర్పును స్వాగతించారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటీసీలు గడీల శ్రీకాంత్ గౌడ్, కొలన్ బాల్‌రెడ్డిలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధిస్తూ, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజకీయ కక్ష సాధింపులకు గట్టి చెంపపెట్టుగా నిలిచిందని అన్నారు. ఆ నివేదిక నిజా నిజాలను ప్రతిబింబించకుండా రాజకీయ ఉద్దేశాలతో రూపొందించబడిందని విమర్శించారు. గత మూడు సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై చేసిన ఆరోపణలు న్యాయస్థానం ముందు బట్టబయలయ్యాయని అన్నారు. రైతులకు నీరు అందించాల్సిన ప్రభుత్వం ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేసి, ఇబ్బందులకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి సారించాలని రైతు బంధు, రైతు భీమా పథకాలను సమర్థంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని, ఆర్టీసీ సమ్మె కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలు పక్కనపెట్టి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పటాన్‌చెరు రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, కౌన్సిలర్లు నవీన్ కుమార్, సురేష్, సతీష్, రవీందర్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు పృథ్వీరాజ్, మాణిక్ యాదవ్, రామచంద్రాపురం బీఆర్ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ బూన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రకాశ్ చారి, జగన్నాథ్ రెడ్డి, గణేష్, మాజీ సర్పంచ్ ఖాదిర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను సన్మానించిన సర్పంచ్, ఉపసర్పంచ్



డిండి ఏప్రిల్ 23 (ప్రజాదర్బార్): నిజాం నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టీజీ గురుకుల సెట్ అర్హత పరీక్షల్లో పదిమంది విద్యార్థులు పరీక్ష రాయగా తొమ్మిది మంది విద్యార్థులకు వివిధ గురుకులాలలో సీట్లు సాధించడం జరిగింది. వారిని సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ ఉప సర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్యలు శాలువాలతో సన్మానించడం జరిగింది.

అదేవిధంగా ఒకటవ తరగతి నుండి నాలుగో తరగతి వరకు ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైనటువంటి నిజాంనగర్ గ్రామం మండలంలోని అతి చిన్న గ్రామపంచాయతీ అయినప్పటికీ మా విద్యార్థులు ఉపాధ్యాయులు ఫలితాలలో మండలంలోని అగ్రగామి పాఠశాలగా పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినటువంటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వావిల్ కోల్ ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్, కొత్త తండా హెచ్.ఎం బాలరాజు, పాఠశాల హెచ్.ఎం ఎర్ర అమరేందర్, ఉపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com